


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 152 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 13 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 152 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 13 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ అవుతోందా?

### ఆసక్తి రేపుతున్న కేటీఆర్ వ్యాఖ్యలు




- బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌గా మార్చే అంశంపై పరిశీలన
- ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు ఉండబోవని స్పష్టీకరణ
- గత ఎన్నికల్లో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటామని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్న ధీమా
- డీలిమిటేషన్ తర్వాత రాష్ట్రంలో పెరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీ పేరును తిరిగి టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)గా మార్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకోబోమని, ఒంటరిగానే పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కొన్ని పొరపాట్లు చేసిందని కేటీఆర్ అంగీకరించారు. ఈ తప్పుల కారణంగా ప్రజలకు, పార్టీ నాయకులకు మధ్య కొంత దూరం పెరిగిందని, దీనిపై తాము పూర్తిస్థాయిలో అధ్యయనం చేశామని తెలిపారు. గుర్తించిన లోపాలను సరిదిద్దుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "చంద్రుడిపై కొన్ని మబ్బులు కమ్మినంత మాత్రాన చంద్రుడు కనుమరుగు కాడు. ఆ మబ్బులు తొలగి మళ్లీ ప్రకాశిస్తాడు. బీఆర్ఎస్ కూడా తాత్కాలికంగా వెనుకబడ్డా తిరిగి పుంజుకుని అధికారంలోకి వస్తుంది.

- మిగతా2లో

## నా ప్రమేయం నిరూపిస్తే దేనికైనా సిద్ధం...

### ఆరోపణలపై మంగ్లీ తీవ్ర భావోద్వేగం



- లాయర్ సుబ్బారావుపై పంజాగుట్ట పోలీసులకు సింగర్ మంగ్లీ ఫిర్యాదు
- బిగ్ బాస్ షో ఎంట్రీ కోసమే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణ
- గతంలో తన వీడియోలు తొలగించేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేశారని వెల్లడి
- ఆర్థిక నేరాలతో తనకు సంబంధం లేదని కన్నీటిపర్యంతమైన మంగ్లీ
- ఇరువర్గాల ఫిర్యాదులపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

- మిగతా2లో



## ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకాలు ఖరీఫ్ 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలోనీ తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి హుజర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఎత్తిపోతల పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు. 53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించారు.

- మిగతా2లో

## ఆయిల్ పామ్‌తో రైతులకు అధిక లాభాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సంప్రదాయ పంటల కంటే కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పోతారం (జె) గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల పెట్టెలను పంపిణీ చేశారు.

- మిగతా2లో



## అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్ విడుదల.. 57 రోజుల పాటు యాత్ర

- ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభం
- మొత్తం 57 రోజుల పాటు కొనసాగనున్న పవిత్ర యాత్ర
- రక్షాబంధన్ రోజున ఆగస్టు 28న యాత్ర ముగింపు
- ఈ నెల 15 నుంచి యాత్ర కోసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం

**పెన్ పవర్ డెస్క్:**పవిత్ర అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది యాత్ర జులై 3న ప్రారంభమై, 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షాబంధన్ పర్వదినం రోజున ముగుస్తుందని

- మిగతా2లో

## రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:**రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం కొత్తగూడ, గంగారం మండలాల్లో మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన పర్యటించి కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. బత్తులపల్లి, గోపాలపురం గ్రామాల్లో విలేజ్

- మిగతా2లో



## చర్చలు విఫలం...



- పాకిస్థాన్‌లో జరిగిన అమెరికా-ఇరాన్ ఉన్నత స్థాయి చర్చలు విఫలం
- అమెరికా తమ నమ్మకాన్ని గెలవడంలో విఫలమైందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘలీబాఫ్
- తమ షరతులను ఇరాన్ అంగీకరించలేదంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆరోపణ
- అణ్వాయుధాలు తయారు చేయబోమని దీర్ఘకాలిక హామీ ఇవ్వాలని అమెరికా డిమాండ్
- ఇప్పటికే తమ తుది ప్రతిపాదనను ఇరాన్ ముందు ఉంచామని వెల్లడి


- మిగతా2లో

## భారత్ తో భయంకరమైన యుద్ధాన్ని ఆపడం పట్ల పాక్ ఇప్పటికీ కృతజ్ఞతలు చెబుతోంది

- భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని ఆపింది తానేనన్న డొనాల్డ్ ట్రంప్
- తన జోక్యంతో 5 కోట్ల మంది ప్రాణాలను కాపాడానని వ్యాఖ్య
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగంలో ఆపరేషన్ సిందూర్ ప్రస్తావన
- పాక్ నేతలు తనకు పదే పదే కృతజ్ఞతలు తెలుపుతున్నారన్న ట్రంప్
- మూడో పక్షం జోక్యం లేదని గతంలోనే స్పష్టం చేసిన భారత్

**పెన్ పవర్ డెస్క్:**భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన పూర్తిస్థాయి యుద్ధాన్ని తాను ఆపడం వల్లే దాదాపు 5 కోట్ల మంది ప్రాణాలు నిలిచాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తాజా 'స్టేట్ ఆఫ్ ది యూనియన్ (ఫాల్గుణ 2026)' ప్రసంగంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తూ, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో తన పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. పాకిస్థాన్ నాయకులు తనకు నిరంతరం

- మిగతా2లో




## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల.. అమ్మాయిలదే హవా!




- తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు 2026 విడుదల
- ఫస్టియర్‌లో 66.20%, సెకండియర్‌లో 70.58% మంది ఉత్తీర్ణత
- ఫలితాల్లో మరోసారి సత్తా చాటిన అమ్మాయిలు
- అధికారిక వెబ్‌సైట్లతో పాటు వాట్సాప్ ద్వారా కూడా ఫలితాల వెల్లడి
- ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- మిగతా2లో

## దివికేగిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ సంగీత ప్రపంచంలో ఓ శకం ముగిసింది. సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. తీవ్ర అస్వస్థతతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో

- ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- కన్నీళ్లతో ప్రకటించిన భోంస్లే కుమారుడు, మనవరాలు
- సోమవారం శివాజీ పార్క్‌లో అంత్యక్రియలు
- 20కి పైగా భాషల్లో 12,000 పాటలు పాడిన గాన దిగ్గజం

- మిగతా2లో



# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..
# అమ్మాయిలదే హవా!

లక్షలాది మంది విద్యార్థుల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు-2026 విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంబంధాల సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 70.58 శాతం మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించి తమ సత్తా చాటారు.ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం మార్చి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ మధ్య 20 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను రికార్డు సమయంలో పూర్తి చేసి, వేగంగా ఫలితాలను సిద్ధం చేశారు.

**వెబ్‌సైట్లు, వాట్సాప్‌లోనూ ఫలితాలు**

విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారిక వెబ్‌సైట్లయిన `tgbie.cgg.gov.in`, `results.cgg.gov.in-లను సందర్శించి, తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు. -8096958096-నంబర్‌కు

వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ పంపి, సూచనలను అనుసరించి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అక్కడే మార్కుల షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది.

**మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలు**

వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. వీటి ఫలితాలను కూడా అదే నెల చివరికల్లా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

## సంపద తెచ్చేది ఎవరు?

అమరావతిని చంద్రబాబు పదే పదే హైదరాబాద్ తో పోలుస్తున్నారు. హైదరాబాద్ కు అమరావతికి ముడి పెట్టకూడదు. హైదరాబాద్ కు ఆదాయం తెచ్చి పెట్టింది అక్కడ అసెంబ్లీ కాదు.. సచివాలయం కాదు.. మంత్రుల నివాసాలు కాదు.. హైకోర్టు కాదు.. కేవలం ఐటీ కంపెనీలు.. పరిశ్రమలు.. హైదరాబాద్ కు వెళితే ఖచ్చితంగా ఏదో రకమైన ఉపాధి దొరుకుతుంది. ఎటు చూసినా పరిశ్రమలు.. సినీ పరిశ్రమ నుంచి ఫార్మా.. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వేల సంఖ్యలో ఉంటాయి. అవే హైదరాబాద్ కు అంతటి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి.మరొక వైపు టూరిజం సిటీగా కూడా హైదరాబాద్ ఇన్ కమ్ తెచ్చిపెడుతుంది. హైదరాబాద్ లో ప్రజలు రెండు కోట్లు దాటేశారు. అమరావతిలో రెండు లక్షల మంది లేరు. పైగా ఎలాంటి పరిశ్రమలు లేవు. ఏదైనా పరిశ్రమలు ఉంటే తప్ప అక్కడ హోటల్ రంగమైనా.. సినీ రంగమైనా.. మరొక పరిశ్రమ అయినా వచ్చి వాలుతుంది. జనం లేని చోటకు వచ్చి వారు ఏం చేస్తారు. అక్కడ డబ్బులు పెట్టి ఎన్నేళ్లలో తాము పెట్టిన పెట్టుబడిని రాబట్టుకుంటామన్న అంచనాలు కూడా వారికి అమరావతిని చూస్తే ఉండవు. అందుకే వెనక్కు తగ్గుతారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తప్ప అక్కడ మరో పరిశ్రమకు ఇప్పట్లో అవకాశం లేదు. అమరావతిలోనూ వేగంగా పరిశ్రమలు వస్తే తప్ప నిదానంగా డెవలెప్ అయ్యే అవకాశాలున్నాయి.

**హైదరాబాద్ స్పెషాలిటీ...**

మరొకవైపు హైదరాబాద్ కు, అమరావతికి వాతావరణలో ఎంతో తేడా ఉంది. హైదరాబాద్ లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది. కావాల్సినంత ఎంజాయ్ మెంట్ లభిస్తుంది. అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ స్థిరపడటంతో పాటు వచ్చే పోయే వారితో కళకళలాడుతుంటుంది. రోజుకు హైదరాబాద్ కు ఐదు లక్షల మంది వివిధ పనుల కోసం అనేక ప్రాంతాల నుంచి వస్తారని అంచనా. అదే అమరావతికి అంత సీన్ ఇప్పుడుందా? భవిష్యత్ లో ఎప్పుడొస్తుంది? అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పదే .. పదే హైదరాబాద్ తో పోలిక చేయకుండా.. నిదానంగా అమరావతిని అభివృద్ధి చేసుకుని వెళితే చంద్రబాబుకు మంచిది. అంతే తప్ప ఆకాశానికి నిచ్చెనలు వేస్తే అభాసుపాలయ్యేది ఎవరో కాదు.. తెలిసిందా సామీ.

## అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్ విడుదల.. 57 రోజుల పాటు యాత్ర

- మొదటి పేజి తరువాయి

లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వివరాలను పంచుకుంది. షెడ్యూల్ ప్రకారం యాత్ర ప్రారంభానికి ముందు జూన్ 29న జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా శివుని ఆశీస్సులు కోరుతూ 'ప్రథమ పూజ' నిర్వహిస్తారు. యాత్ర కోసం ఈ నెల 15 నుంచి అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న జమ్మూకశ్మీర్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్?బీఐ, యస్ బ్యాంక్‌లకు చెందిన 554 బ్రాంచుల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.
దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న హిమాలయ గుహలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. ఇక్కడ సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని శివుని స్వరూపంగా భక్తులు విశ్వసిస్తారు.భక్తులు రెండు మార్గాల ద్వారా ఈ యాత్రను పూర్తి చేసుకోవచ్చు. ఒకటి సాంప్రదాయ పహల్గామ్ మార్గం కాగా, మరొకటి బల్తాల్ మార్గం. పహల్గామ్ మార్గంలో 34 కిలోమీటర్ల ట్రెక్కింగ్ ఉంటుంది, దీనికి 3-5 రోజులు పడుతుంది. బల్తాల్ మార్గం 14 కిలోమీటర్లు మాత్రమే ఉండి, యాత్ర పూర్తి చేసి అదే రోజు బేస్ క్యాంప్‌కు తిరిగి రావచ్చు. ఈ రెండు మార్గాల నుంచి హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.

## భారత్ తో భయంకరమైన యుద్ధాన్ని ఆపడం పట్ల పాక్ ఇప్పటికీ కృతజ్ఞతలు చెబుతోంది

- మొదటి పేజి తరువాయి

కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన చెప్పుకొచ్చారు.
గతేడాది (2025) కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది భారతీయులు మరణించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరి, అణు యుద్ధం ముంగిట నిలిచాయని ట్రంప్ వివరించారు. ఆ క్లిష్ట సమయంలో తాను జోక్యం చేసుకోకపోతే పెను విధ్వంసం జరిగి ఉండేదని అన్నారు."భారత్, పాకిస్థాన్ మధ్య అణు యుద్ధం జరిగి ఉండేది. దానివల్ల 3 నుంచి 5 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయేవారు. 'మీరు లేకపోతే నేను సహా 3.5 కోట్ల మంది చనిపోయేవారు' అని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నాతో చెప్పారు" అని ట్రంప్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తన మొదటి 10 నెలల పాలనలోనే భారత్-పాక్ ఘర్షణ సహా 8 యుద్ధాలను అంతం చేశానని గుర్తుచేశారు. ఆ ఘర్షణ సమయంలో 11 ఖరీదైన యుద్ధ విమానాలు కూలిపోయాయని కూడా ప్రస్తావించారు. పాక్ ప్రధాని తన చీఫ్ ఆఫ్ స్టాఫ్ ముందే తనకు బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపారని ట్రంప్ ఉదహరించారు. అయితే, ట్రంప్ వాదనలను భారత్ గతంలోనే తోసిపుచ్చింది. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా ద్వైపాక్షిక చర్చల ద్వారానే జరిగిందని, ఇందులో ఎలాంటి మూడో పక్షం జోక్యం లేదని భారత విదేశాంగ శాఖ పలుమార్లు స్పష్టం చేసింది.

### చర్చలు విఫలం...

అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ రేపిన అమెరికా-ఇరాన్ ఉన్నత స్థాయి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా సుమారు 21 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ మారథాన్ చర్చలు ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడంపై ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. చర్చల సమయంలో అమెరికా తమ నమ్మకాన్ని పొందడంలో పూర్తిగా విఫలమైందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఖేర్ ఘలీబాఫ్ ఆరోపించారు. మరోవైపు, తమ షరతులను అంగీకరించడానికి ఇరాన్ నిరాకరించిందని, ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ నష్టమని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్చరించారు.చర్చల అనంతరం ఆదివారం ఘలీబాఫ్ 'ఎక్స్' వేదికగా వరుస పోస్టులు చేశారు. ఇరాన్ ప్రతినిధి బృందం పూర్తి సద్భావనతో, నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలతో చర్చలకు హాజరైందని తెలిపారు. "చర్చలకు ముందు మేం పూర్తి చిత్తశుద్ధితో ఉన్నామని స్పష్టం చేశాం. కానీ గత రెండు యుద్ధాల అనుభవాల దృష్ట్యా వారి(అమెరికా)పై మాకు నమ్మకం లేదు. మా ప్రతినిధులు ఎన్నో మంచి ప్రతిపాదనలు చేసినా, ఈ దఫా చర్చల్లో ఇరాన్ ప్రతినిధి బృందం నమ్మకాన్ని గెలుచుకోవడంలో అవతలి పక్షం విఫలమైంది" అని ఆయన పేర్కొన్నారు.
"మా వాదన, మా సూత్రాలు అమెరికాకు అర్థమయ్యాయి. ఇప్పుడు మా నమ్మకాన్ని పొందగలదో లేదో నిర్ణయించుకోవాల్సింది వారే" అని ఘలీబాఫ్ మరో పోస్టులో సవాల్ విసిరారు. దేశ ప్రజలు తమకు అండగా నిలిచారని, 21 గంటల పాటు చర్చల్లో పాల్గొన్న తన సహచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా చర్చల వైఫల్యంపై స్పందించారు. "మేం 21 గంటల పాటు చర్చలు జరిపాం. ఇరాన్‌తో అనేక విషయాలపై మాట్లాడాం. ఇది శుభవార్తే అయినా, ఎలాంటి ఒప్పందం కుదరకపోవడం దురదృష్టకరం" అని ఆదివారం ఉదయం మీడియా సమావేశంలో తెలిపారు. "ఈ చర్చల్లో మా పరిమితులు ఏమిటో, ఏయే అంశాల్లో సర్దుకుపోగలమో, వేటిలో రాజీపడలేమో చాలా స్పష్టంగా చెప్పాం. కానీ మా షరతులను అంగీకరించడానికి వారు నిరాకరించారు. ఈ ఫలితం అమెరికా
కన్నా ఇరాన్‌కే ఎక్కువ నష్టం కలిగిస్తుంది" అని వాన్స్ వ్యాఖ్యానించారు.ఇరాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం పొందకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని వాన్స్ పునరుద్ఘాటించారు. "అణ్వాయుధాలను తయారుచేయబోమని ఇరాన్ నుంచి మాకు స్పష్టమైన హామీ కావాలి. కేవలం ఇప్పుడో, రెండేళ్లకో కాదు.. దీర్ఘకాలికంగా ఈ హామీ ఉండాలి. అలాంటి నిబద్ధత వారిలో ఇంకా కనిపించలేదు. త్వరలోనే అది వస్తుందని ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు. వాషింగ్టన్ ఇప్పటికే తన తుది ప్రతిపాదనను ఇరాన్ ముందు ఉంచిందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఆంక్షల ఉపసంహరణ, తనిఖీల వంటి అంశాలపై గతంలోనూ చర్చలు జరిగి మధ్యలోనే నిలిచిపోయిన విషయం తెలిసిందే. తాజా వైఫల్యంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన మరింత ముదిరినట్లయింది.

## ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయండి

- మొదటి పేజి తరువాయి

**ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలి..**

అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై కూడా వివరాలు తెలుసుకున్నారు. తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో 2,041 ఎకరాలకు సాగునీరు అందించనున్న బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో పాటు 3,200 ఎకరాలకు సాగునీరు అందించనున్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్‌లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో 3,500 ఎకరాలకు నీరు అందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

**నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి..**

ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు. ఈ భవనాల రూపకల్పన, నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్‌తో రైతులకు అధిక లాభాలు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో 50 నుంచి 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసేలా సర్పంచులు రైతులను ప్రోత్సహించాలన్నారు. అక్కన్నపేటలో త్వరలోనే ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రం, హుస్నాబాద్‌లో కూరగాయల కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ?అనంతరం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, దివ్యాంగులకు ఉపకరణాలు, ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి చెక్కులను పంపిణీ చేశారు. 8వ పోషణ్ పఖ్వాడా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

**?జిల్లెలగడ్డలో అర్బన్ పార్క్ పరిశీలన:**

పట్టణ సమీపంలోని జిల్లెలగడ్డ వద్ద నిర్మిస్తున్న అర్బన్ ఫారెస్ట్ పార్కును మంత్రి సందర్శించారు. పుట్టలొద్ది - గాడిద లొద్ది మధ్య లక్నవరం తరహాలో కేబుల్ బ్రిడ్జి, ఎత్తైన గుట్టలపై వాచ్ టవర్లు, సహజసిద్ధమైన జలపాతాలను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లల కోసం వినూత్న క్రీడా సామాగ్రి, సాహస ప్రియుల కోసం ట్రెక్కింగ్ మార్గాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ పద్మ, ఆర్డీవో, అటవీశాఖ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు

- మొదటి పేజి తరువాయి

ఆర్గనైజేషన్ (వీవో) భవనాల నిర్మాణానికి భూమిపూజలు చేసి, పలు గ్రామాలల్లో ప్రారంభించారు. అనంతరం తాటి వారి ఏంపల్లి, చింత గూడెం మాజీ జడ్పీటీసీ ఈసం రమ సురేష్ కుమార్తె, ముస్మి గ్రామంలోని కొత్తగూడ, గంగారం మండలాల ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు బానోత్ వినోద్‌ల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దళారులపై ఆధారపడకుండా, నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి లాభం పొందాలి" అని సూచించారు. "ఏజెన్సీ ప్రాంతాల్లోని రైతులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కొనుగోలు కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు.

**అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి**

గ్రామీణ మహిళా సంఘాలు బలపడితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తోంది. వీవో భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు కేంద్రాలుగా మారతాయి" అని ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత. గ్రామ స్థాయిలోనే అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

**అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి**

ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సూచించారు.ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగునీరు సమృద్ధిగా తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని గ్రామాల నుంచి మండల కేంద్రాల దాకా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. బస్ స్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల వద్ద తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలి" అని కూలీలు, రైతులు, ప్రయాణికులు వంటి వారు ఎండల్లో ఎక్కువగా ఇబ్బందులు పడతారు. అలాంటి వారికి చలివేంద్రాలు ఉపశమనం కలిగించేలా ఉండాలి ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ఎండల ప్రభావం తగ్గించే చర్యల్లో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి అని ఆదేశించారు.

**నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలి..**

స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి చలివేంద్రాల ఏర్పాటు, నిర్వహణలో భాగస్వామ్యం కావాలి అని మంత్రి సీతక్క
పిలుపునిచ్చారు. అనంతరం ప్రజల సంతోషాల్లో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల్ల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ పుల్సామ్ పుష్పలత శ్రీనివాస్, ఎంపీపీ బానోత్ విజయ, సువర్ణపాక సరోజన జగ్గారావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ అవుతోందా?

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.
రాజకీయాల్లో డబ్బు ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని, మేధావులు మౌనంగా ఉంటున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, కేసీఆర్ గొప్ప ముఖ్యమంత్రులుగా నిలిచారని ప్రస్తావించారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీ పేరు మార్పు ఆలోచన, భవిష్యత్ వ్యూహాలపై విశ్లేషణలు మొదలయ్యాయి.

## దివికేగిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే

- మొదటి పేజి తరువాయి

వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే ధృవీకరించారు.ఆమె పార్థివ దేహాన్ని సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అభిమానుల సందర్శనార్థం ఆమె నివాసంలో ఉంచనున్నారు. అనంతరం, సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దిగ్గజ గాయని లతా మంగేష్కర్ కు ఆశా భోంస్లే స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్ లో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. 1943లో ఆమె తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో 20కి పైగా భాషల్లో 12,000కు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (2011)లో స్థానం సంపా దించారు. తెలుగులో కూడా ఆమె పాడిన ఎన్నో పాటలు విశేష ప్రజాదరణ పొందాయి. ఆమె మరణం భారత సంగీత ప్రపంచానికి తీరని లోటు.

## నా ప్రమేయం నిరూపిస్తే దేనికైనా సిద్ధం...

ప్రముఖ జానపద గాయని మంగ్లీ, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారంటూ న్యాయవాది సింగపోగు సుబ్బారావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేవలం బిగ్ బాస్ షోలో అవకాశం కోసమే సుబ్బారావు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రచారం పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడుతూ ఆమె తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇందులో తన ప్రమేయం నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. నోట్లకట్టలతో కనిపించింది తన తమ్ముడు కాదని స్పష్టం చేశారు.సుబ్బారావు ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంగ్లీ, "నాపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలు. గతంలో నా యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను తొలగించాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. నేను డబ్బు ఇవ్వకపోవడంతోనే నాపై కక్షగట్టి ఇలాంటి నీచమైన ప్రచారానికి దిగారు" అని మంగ్లీ ఆరోపించారు.

**వివాదం నేపథ్యం ఇదే**

కొద్ది రోజుల క్రితం న్యాయవాది సుబ్బారావు, సింగర్ మంగ్లీ మైక్రో ఫైనాన్స్ పేరుతో అమాయక ప్రజల నుంచి సుమారు రూ.10 కోట్లు వసూలు చేసి మోసం చేశారని ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, ఈ విషయంపై మంగ్లీ, ఆమె సోదరులు తనను ఫోన్‌లో బెదిరించారని కూడా ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**మంగ్లీ ఆవేదన**

మీడియా సమావేశంలో మాట్లాడిన మంగ్లీ, తనపై వస్తున్న ఆరోపణల కారణంగా తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎక్కడ చూసినా మంగ్లీ, మంగ్లీ అంటూ ఈ నెగెటివిటీని ఎందుకు ఇంత సెన్సేషనల్ చేస్తున్నారు? నా మంచి పనులను ఎవరూ గుర్తించరు. ఇదే పరిస్థితి మీ ఇంట్లో అక్కాచెల్లెళ్లకు ఎదురైతే మీరు తట్టుకోగలరా? చాలా మంది నాతో ఫోటోలు దిగుతారు. ఎవరో చేసిన తప్పులకు నన్ను బాధ్యురాలిని చేయడం ఎంతవరకు సమంజసం? మీడియా కుటుంబం నుంచే వచ్చిన నన్ను ఇలా వేధించడం సరికాదు" అని ప్రశ్నిస్తూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.న్యాయవాది సుబ్బు కేవలం పాపులారిటీ కోసమే తన పేరును ఈ వివాదంలోకి లాగుతున్నారని మంగ్లీ ఆరోపించారు. "ఆయనకు ఫేమస్ అవ్వాలనే కోరిక ఉంది. వచ్చే ఏడాది బిగ్ బాస్‌కు వెళతానని, యాంకర్ శ్రీముఖి అంటే క్రష్ అని ఆయనే చెబుతున్నారు. అలాంటి వ్యక్తి ప్రచారం కోసం నాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. నాతో మాట్లాడినప్పుడు కూడా ఆయన ప్రవర్తన సరిగా లేదు. దానికి సంబంధించిన వీడియో నా దగ్గర ఉంది" అని చెబుతూ దాన్ని మీడియాకు చూపించారు. ఆయన తనతో వల్గర్‌గా మాట్లాడారని, ఆకాశం నుంచి ఊడిపడ్డావా అంటూ అసభ్య పదజాలం వాడారని మండిపడ్డారు.ఈ కేసులో తన ప్రమేయం ఉందని నిరూపిస్తే ఎక్కడికి రమ్మన్నా రావడానికి సిద్ధమని మంగ్లీ సవాల్ విసిరారు. "నా ప్రమేయం లేదని తేలితే, ఆరోపణలు చేసిన సుబ్బును మీరేం చేస్తారో నాకు మాట ఇవ్వాలి" అని మీడియాను నిలదీశారు. తాను వృత్తిపరంగా ఎంతో బిజీగా ఉన్నానని, ఇటీవలే కర్ణాటకలోని శ్రీదత్త యూనివర్సిటీలో ప్రదర్శన ఇచ్చి వచ్చానని, తన ఇన్‌స్టాగ్రామ్ అప్‌డేట్స్ చూస్తే తన పని ఏంటో తెలుస్తుందని అన్నారు. అనవసర వివాదాలతో తన సమయాన్ని వృథా చేయొద్దని విజ్ఞప్తి చేశారు.
అదే సమయంలో, ఈ కేసులోని అసలైన బాధితులకు తాను అండగా ఉంటానని మంగ్లీ స్పష్టం చేశారు. "బాధితులకు పోలీస్ శాఖ తప్పకుండా న్యాయం చేయాలి. నేను కచ్చితంగా వారి పక్షాన నిలబడతాను. కానీ, సంబంధం లేకుండా నా పేరును లాగడం మాత్రం అన్యాయం" అని అన్నారు. ఇకపై ఈ విషయంపై తాము న్యాయపరంగానే ముందుకు వెళతామని, తన న్యాయవాది మిగిలిన విషయాలు చూసుకుంటారని ఆమె తేల్చిచెప్పారు.



అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో 'హైడ్రా' చర్యల దృశ్యం..

# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

# పెద్దకుంట(బిన్)చెరువులో..!
# బరితెగించి నిర్మాణం..!

**ఓ ప్రభుత్వ అధికారి పార్టనర్ షిప్‌తో..? చర్యలు తీసుకోకుండా ఒత్తిడి..?**

- 'బినా' పర్మిషన్‌తో- 'బిన్' చెరువులో అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్..!
- అమీన్‌పూర్ మండల్‌లో హైడ్రా చర్యలు..!మరి బాచుపల్లి చెరువులో నిర్మాణం..?
- అధికారుల కబ్జాలకో థియరీ ఉంటుంది- ఇతరులకో చట్టాలు ఉంటాయా..?
- అమీన్ పూర్ మండలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై హైడ్రా చర్యలు భేష్..!
- బాచుపల్లిలో 'పెద్ద చెరువు'(బిన్) చెరువు కబ్జాపై చర్యలేవి..?
- ఇటు మున్సిపల్ నుంచి 'బినా-పర్మిషన్'..! అటు 'బిన్' చెరువు ఆక్రమణతో నిర్మాణం..!
- హైడ్రా కమిషనర్ విచారణ జరిపి, చెరువును కాపాడాలని స్థానికుల విజ్ఞప్తి..


- బాచుపల్లిలో మూడు శాఖల అధికారుల కళ్ళెదుటే అక్రమ కమర్షియల్ నిర్మాణం..
- నోటీసుల పేరుతో నిజాంపేట్ సర్కిల్-58 టౌన్‌ప్లానింగ్ అధికారులు కాలయాపన..!
- పాత నిర్మాణం పేరుతో చేతులెత్తేస్తున్న ఇరిగేషన్..కొత్తది కనిపించడం లేదా..?
- చెరువులో ఈ నిర్మాణానికి కూతవేటు దూరంలోనే రెవెన్యూ కార్యాలయం..
- ఈ అక్రమ కమర్షియల్ నిర్మాణంలో ఓ ప్రభుత్వ అధికారి భాగస్వామ్యం..?
- అందుకే ఆ మూడు శాఖల అధికారులు సహకరిస్తున్నారన్న విమర్శలు..?

- పెద్దకుంట(బిన్)లేక్ఐడి నెం.2821 చెరువు ఎఫ్‌టిఎల్,బఫర్‌లో కమర్షియల్ కాంప్లెక్స్..
- గ్రామపంచాయతీ అనుమతుల పేరిట.. మున్సిపల్ చట్టానికి తూట్లు..
- అక్రమ కట్టడంలో ఆదికారుల భాగస్వామ్యం ఉంటే..!చట్టాలు వర్తించవా..?
- హైడ్రా అధికారుల జోక్యం లేకపోవడానికి కారణమేమిటని విమర్శలు..?






బాచుపల్లి పెద్దకుంట (బిన్) చెరువులో అనుమతుల్లేని కమర్షియల్ కాంప్లెక్స్..




చట్టాలు-నిబంధనలు, చర్యలు, సామాన్యుల పైనే ఉంటాయా..? సహోద్యోగుల అక్రమ కట్టడాలకు ఏమైనా మినహాయింపు ఉంటుందా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ఓవైపు చెరువులోనే ఈ అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం, చేపడుతున్నారని, ఇరిగేషన్ అధికారులు కూడా స్పష్టతను ఇస్తున్నప్పటికీ, పాత నిర్మాణం ఉందనే సాకుతో, సహకరిస్తున్నట్టు సర్వత్రా ఆరోపణలు విపిస్తున్నాయి.. సంబంధిత చెరువులో అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్, దాదాపు ఎనిమిదేళ్ళ క్రితం నిర్మించిన, గ్రామ పంచాయతీ అనుమతుల జీం2 అక్రమ కట్టడంపైనే, మళ్ళీ ఇప్పుడు అదనంగా 3 అంతస్తుల నిర్మాణానికి ఎలాంటి పర్మిషన్‌లు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.. దీనికి తోడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి కొత్తగా అనుమతులు పొందే అవకాశం కూడా లేదని పలువురు చెపుతున్నారు.. కారణం, ఎనిమిదేళ్ళ క్రితమే నిబంధనలు ఉల్లంఘించిన ఈ నిర్మాణానికి, అనుమతి ఇవ్వరట.. అందుకే ఈ అక్రమ కట్టడానికి మూడు శాఖల అధికారులు, అండగా ఉన్నట్టు సంబంధిత నిర్మాణమే నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న ఓ అధికారి ఈ నిర్మాణంలో భాగస్వామ్యం ఉన్నట్టు సమాచారం.. బాచుపల్లి చెరువులో ఉన్న ఈ అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్‌పై మూడు శాఖల యంత్రాంగం చర్యలు తీసుకోకుండా, స్లీపింగ్ పార్టనర్‌గా ఉన్న ఆ అధికారి ఒత్తిడి చేస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 12:

-4లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వివాదాస్పద భూమిలో..
# పోలీసుల ఎదుటే బాహాబాహీ..!

- ఘర్షణకు దిగిన ఇరు వర్గాలపై పోలీసులు కేసు నమోదు..
- గండిమైసమ్మ దుండిగల్ మండలం బౌరంపేట్‌లో ఘటన..
- ఎక్స్ సర్వీస్‌మెన్‌కి కేటాయించిన భూమి 'కొనుగోలు-పొజిషన్'పై వివాదం..
- సదరు భూమిని చదును చేస్తుండగా.. బీజేపీ నేతలు మీడియా సమావేశం..
- డయల్ 100 ఫిర్యాదుతో సంఘటనా స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు..
- పోలీసుల సమక్షంలోనే ఘర్షణ.. జీవన్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై కేసులు నమోదు..

-5 లో



దాదాపు ఏడాదిన్నర క్రితం నుండి ఓ భూ వివాదంపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణానికి దారితీసింది..2024 జూలై 31న దుండిగల్ సర్వేయర్, తహశీల్దార్, ఆర్డీవోతో కలిసి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి బౌరంపేట్ సర్వే నెం.166 లోని పలు సబ్ డివిజన్ భూములను సందర్శించి, కబ్జాలను పరిశీలించారు.. పలుచోట్ల కబ్జాలపై నిదిక ఆధారంగా, అదనపు కలెక్టర్ ఆదేశాలతో అప్పటి తహశీల్దార్ మతీన్, ఆర్ఐ ప్రదీప్‌రెడ్డి 2024 ఆగష్టు 7న జేసిబితో కూల్చివేతలు జరిపారు..అందులోనే ఈ వివాదాస్పద భూమికూడా ఉన్నట్టు బీజేపీ నాయకులు పేర్కొంటుండగా..! సంబంధిత భూమిని రూ.1.2 కోట్లు పెట్టి కొనుగోలు చేశానని సర్గారి జీవన్‌రెడ్డి చెబుతున్నాడు.. దాదాపు ఏడాదిన్నర క్రితం కూల్చేసిన రెవెన్యూ అధికారులు.. సదరు భూమి స్థితిపై స్పష్టతను ఇవ్వకపోవడంతోనే ఇరువర్గాల నడుమ ఈ ఘర్షణ వాతావరణం నెలకొన్నట్టు తెలుస్తోంది..

దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 12:




# మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించే పార్టీలకు మహిళలు బుద్ధి చెబుతారన్నారు. మహిళలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని, మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు." మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. డీలిమిటేషన్‌తో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయి"

-6 లో

# పెద్దకుంట(బిన్)-చెరువులో..! బరితెగించి నిర్మాణం..!




బాచుపల్లి బిన్ చెరువు లేక్ఐడి నెం.2821 కెడస్టల్ మ్యాప్.. హెచ్ఎండిఏ లేక్స్



బాచుపల్లి పెద్దకుంట (బిన్ చెరువు) లేక్ఐడి నెం.2821 చెరువు..

## శాఖల సమన్వయ లోపం..! అధికారి ఒత్తిడి..?

ఒకవైపు అనుమతులు లేవు.. మరోవైపు చెరువు ఎఫ్‌టిఎల్-బఫర్ జోన్ ప్రభుత్వ ఇనామ్ భూమిగా స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఇన్ని వివాదాలకు వేదికగా మారిన ఈ అక్రమ నిర్మాణం వ్యవహారంలో, అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.. షోకాజ్ నోటీసులు జారీచేసినా, నిర్మాణ పనులు మాత్రం జోరుగా సాగుతున్నాయి.. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల కళ్లెదుటే ఈ నిర్మాణం జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.. చెరువుల పరిరక్షణకు ఉన్న నిబంధనలను విస్మరించి, ప్రకృతి వనరులను ప్రమాదంలోకి నెట్టేలా ఈ నిర్మాణం సాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు.. అక్రమ నిర్మాణానికి స్లీపింగ్ పార్టనర్ ఓ ప్రభుత్వ అధికారి అయినందునే, మూడు శాఖల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.. అందుకే నిజాంపేట్ సర్కిల్, బాచుపల్లి రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు ఈ భవనంపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు..


PEN POWER 24 NEWS

పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

4 పెన్ పవర్ శనివారం 11 ఏప్రిల్ 2026

పంచాయతీ పర్మిషన్ పేరుతో..!

మున్సిపల్ చట్టాలకు తిలోదకాలు..!

**ఏదిఏమైనప్పటికీ హైడ్రా అధికారుల చర్యలను అభినందించాల్సిందే..! నిజానికి చర్యలంటే హైడ్రా తరహాలో నేలమట్టం చేయాలి.. కానీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ తీసుకుంటున్న చర్యలు చేతివాటాన్ని బట్టబయలు చేస్తున్నాయనేది అక్షర సత్యం.. 'సిఎంసి' పరిధి మొత్తం కూడా అవసరం లేదు.. "నిజాంపేట్ సర్కిల్-58- దుండిగల్ సర్కిల్-59" ఈ రెండు సర్కిల్‌ల పరిధిలో "నోటీసులు-సీజింగ్‌లు-పాక్షిక కూల్చివేతలు"..! ఇంత వరకు "టిజి-బిపాస్-బిల్డ్‌నవ్" చట్టపరమైన చర్యలే కాదనడం లేదు..! ఇప్పటి వరకు (ఎనిమిదేళ్ళ) మున్సిపాలిటీల ప్రస్తానంలో హైడ్రా తరహా 'శాశ్వత' చర్యలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయా..? హైడ్రా లెక్కన 'నేలమట్టం' చేసిన ఘటనలు ఉన్నాయా..? రెండు సర్కిల్‌ల డిప్యూటీ కమిషనర్‌లు- అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లు- టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్‌లు వీళ్ళలో ఎవరు సమాధానం చెప్పినా పర్వాలేదు.. కనీసం చెరువుల ఆక్రమణలను అడ్డుకోలేరు- మున్సిపల్ హాయాంలో 'గ్రామపంచాయతీ' పర్మిషన్‌ల పేరిట, ప్రభుత్వ భూమిలో ఉన్న చెరువు ఎఫ్‌టిఎల్-బఫర్ జోన్‌లో నిర్మిస్తుంటే..! చేతులు ముడుచుకుని కూర్చునే మూడు శాఖల అధికార యంత్రాంగాన్ని ఎమని పిలవాలో ఆలోచించండి.. మరీ ఇంత బరితెగించే అక్రమార్కులకు, ఎవరి అండ లేకుండా సాధ్యమేనా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..**

- 3 పేజీ తరువాయి

చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆలోచనతో 'ఆపరేషన్' హైడ్రను ప్రత్యేకంగా రూపొందించి అమలు చేశారు.. ముఖ్యంగా చెరువుల పరిరక్షణకు కీలకంగా మారిన హైడ్రా.. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో శనివారం, రెవెన్యూ, మున్సిపల్ సమన్వయంతో హైడ్రా అధికారులు భారీ కూల్చివేతలతో శభాష్ అనిపించుకుంది.. అయితే పక్కనే ఉన్న నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలోని బాచుపల్లి గ్రామం పెద్దకుంట(బిన్) లేక్ఐడి నెం.2821 చెరువులో అక్రమ కమర్షియల్ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. రెవెన్యూ-మున్సిపల్- నీటిపారుదల శాఖ అధికారుల సమన్వయ లోపమో..! లేక సంబంధిత అక్రమ నిర్మాణంలో ఓ ప్రభుత్వ అధికారి భాగస్వామ్యంతో, అధికారులపై ఒత్తిడి తీస్తున్నారో..? తెలియదు కానీ, అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి పరుగులు పెడుతోంది..పెద్దకుంట చెరువు (బిన్) 'ఎఫ్‌టిఎల్ బఫర్' జోన్‌లో 'రాయిల్ ఓక్' పేరుతో శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నా..! అధికారుల మౌనం వెనుక ఎవరి 'ఒత్తిడి' ఉందనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి..

## అక్రమ నిర్మాణానికి.. షోకాజ్ నోటీసులు జారీ..!

బాచుపల్లి పెద్దకుంట(బిన్) చెరువులో ఈ అక్రమ నిర్మాణం, అధికారుల వైఫల్యానికి అద్దం పడుతోంది.. పెద్దకుంట (బిన్-బైరోని) చెరువులో, పంచాయతీ అనుమతుల పేరుతో నిర్మితమైన 'రాయిల్ ఓక్' నిర్మాణం తీవ్ర వివాదాలకు దారితీస్తోంది.. చెరువు బఫర్ జోన్‌ను కబ్జా చేస్తూ..! కాలం చెల్లిన పంచాయతీ పర్మిషన్ పేరుతో ఎనిమిదేళ్ళ క్రితం నిర్మించిన అక్రమ కట్టడంపై.. ప్రస్తుతం మున్సిపల్ అనుమతుల్లేని ఈ నిర్మాణానికి "నిజాంపేట్ సర్కిల్-58 టౌన్‌ప్లానింగ్ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసి 12-13 రోజులు అయిందని సమాచారం.. కొన్ని సెలవు దినాల కారణంగా స్పీకింగ్ ఆర్డర్ జారీకి ఆలస్యమైందని, మరో రెండు మూడు రోజుల్లో స్పీకింగ్ నోటీసులు జారీకి సిద్ధమవుతున్నట్టు సమాచారం అయినప్పటికీ పనులు యధావిధిగా కొనసాగుతుండటం స్థానికులను విస్మయానికి గురిచేస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ఆ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ కూడా ప్రభుత్వ ఇనామ్ భూమిగా రికార్డులు ఉన్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు..

# పటాన్ చెరు అభివృద్ధి కాంగ్రెస్ ఘనతే

**హైదరాబాద్ పెన్ పవర్:** మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందిన స్వర్గీయ దేశ ప్రధాని ఇందిరా గాంధీ ప్రత్యేక చొరవతోనే దేశంలోనే పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిందని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ్మ అన్నారు. పటాన్ చెరు అభివృద్ధి ఘనత అంతా కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు దామోదర రాజనరసింహ, వివేక్ వెంకటస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ పటాన్ చెరుకు ఎంతో ఘన చరిత్ర ఉన్నదని, ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా వెలుగొందుతున్నదన్నారు. ఇందిరాగాంధీ చొరవతో బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఐఐటీ వంటి సంస్థలు వచ్చారని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రైతు, విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. కష్టపడి పనిచేసేవారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

పటాన్ చెరుకు కాబోయే ఎమ్మెల్యే కాటా శ్రీనివాస్

గత ఎన్నికల్లో కాటా శ్రీనివాస్ తక్కువ ఓట్ల తేడాతో ఓటమి చెందాడని, దానిని తాము ఓటమిగా అనుకోవడం లేదని మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే శ్రీనివాస్ ఇక్కడి నుంచి మళ్లీ విజయం సాధించనున్నారని, పటాన్ చెరుకు కాబోయే మీ ఎమ్మెల్యే ఆయనేనని మంత్రి చెప్పారు. కాటాను కాబోయే ఎమ్మెల్యే అని అనగానే ఆయన అభిమానులు జై శ్రీనన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం ;మంత్రి వివేక్ వెంకటస్వామి**

పటాన్ చెరులో మంచి పేరున్న శివానందం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికవడం సంతోషకరం. మున్సిపల్ ఎలక్షన్ లో బాధ్యతగా పనిచేసినట్టుగానే రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టినా ఓపికగా భరించారని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఓరోజు వస్తుందని అప్పటి వరకు ఓపికపట్టాలన్నారు. డీలిమిటేషన్ తో రాబోయే రోజుల్లో అందరికీ పదవులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, కష్టపడి పార్టీని గెలిపిస్తే కార్యకర్తలు, నాయకులు గెలిచినట్టేనన్నారు.కాటా శ్రీనివాస్,నీలం మధుల సారథ్యంలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

**కాంగ్రెస్ రైతు ప్రభుత్వం ; నిర్మలా జగ్గారెడ్డి**

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నిక కావడం, బాధ్యతలు చేపట్టే కార్యక్రమం పండుగగా జరగడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం ఆలోచించే, ప్రజా పాలన అందించే ప్రభుత్వం అన్నారు. రైతు ప్రభుత్వానికి రైతుల అండదండలు ఉండేలా కమిటీ సభ్యులు పనిచేయాలన్నారు.

**అభివృద్ధిలో మంత్రి కృషి మరువలేనిది : కాటా శ్రీనివాస్ గౌడ్**

పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి మరలేనిది. మంత్రి కృషితో గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించడం సంతోషంగా ఉంది. జిల్లా మంత్రి వివేక్ వెంకట స్వామి సూచనల మేరకు, నీలం మధుతో కలిసి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజలకు అండగా ప్రజా పాలన అందిస్తున్నాం. రాబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి, ప్రజల



ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం.

**సీఎస్ఆర్ నిధులపై విచారణ జరిపించాలి : మంత్రికి నీలం మధు ముదిరాజ్ వినతి**

పటాన్ చెరు నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులపై విచరాణ జరిపించాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ జిల్లా ఇన్ చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. మంత్రులతో కలిసి మార్కెట్ కమిటీ కమిటీ సభ్యులను సన్మానించారు. కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ లోకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి తీరని మోసం చేసి తిరిగి వెళ్ళాడని విమర్శించారు. నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే గత పన్నెండెళ్లలో జరిగిన నిధుల గోల్ మాల్ పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎస్సార్ నిధుల అవకతవకలపై విచారణ జరపాలని మంత్రిని కోరారు. ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు జాతీయ రహదారి నుంచి లక్డారం- బ్యాతోల్, బ్యాతోల్ -రుద్రారం, తదితర రహదారుల దుస్థితిపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. రహదారులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

**భారీ ర్యాలీ, కమిటి సభ్యులకు సన్మానం**

పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శివానందం చైర్మన్,వైఎస్ చైర్మన్ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించగా వారితో పాటు కమిటీ సభ్యులు బిక్షపతి,మహిపాల్, నాగరాజు,నర్సింలు,బాలరాజ్,ఈశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్,ఇమ్రాన్,సునీత,హమీద్, సామయ్య,మల్లయ్య,గోపాల్ రెడ్డిలను మంత్రులతో పాటు శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ లు సన్మానించారు. అంతకు ముందు మంత్రి దామోదరకు వందలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రికి గజమాలలు వేసి, బాణా సంచా పేల్చుతూ ఉత్సాహంగా పార్టీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీసుల ముందే ఘర్షణ పడుతున్న ప్రభాకర్‌రెడ్డి-జీవన్‌రెడ్డి..



బాహాబాహీగా ఘర్షణ..

# వివాదాస్పద భూమిలో...

# పోలీసుల ఎదుటే బాహాబాహీ..!

## ఘర్షణకు దిగిన ఇరు వర్గాలపై పోలీసులు కేసు నమోదు..

దాదాపు ఏడాదిన్నర క్రితం నుండి ఓ భూ వివాదంపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణానికి దారితీసింది..2024 జూలై 31న దుండిగల్ సర్వేయర్, తహశీల్దార్, ఆర్డీవోతో కలిసి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి బౌరంపేట్ సర్వే నెం.166 లోని పలు సబ్ డివిజన్ భూములను సందర్శించి, కబ్జాలను పరిశీలించారు.. పలుచోట్ల కబ్జాలపై నిదిక ఆధారంగా, అదనపు కలెక్టర్ ఆదేశాలతో అప్పటి తహశీల్దార్ మతీన్, ఆర్ఐ ప్రదీప్‌రెడ్డి 2024 ఆగష్టు 7న జేసిబితో కూల్చివేతలు జరిపారు..అందులోనే ఈ వివాదాస్పద భూమికూడా ఉన్నట్టు బీజేపీ నాయకులు పేర్కొంటుండగా..! సంబంధిత భూమిని రూ.1.2 కోట్లు పెట్టి కొనుగోలు చేశానని సర్గారి జీవన్‌రెడ్డి చెబుతున్నాడు.. దాదాపు ఏడాదిన్నర క్రితం కూల్చేసిన రెవెన్యూ అధికారులు.. సదరు భూమి స్థితిపై స్పష్టతను ఇవ్వకపోవడంతోనే ఇరువర్గాల నడుమ ఈ ఘర్షణ వాతావరణం నెలకొన్నట్టు తెలుస్తోంది..

దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 12:

- గండిమైసమ్మ దుండిగల్ మండలం బౌరంపేట్‌లో ఘటన..
- ఎక్స్ సర్వీస్‌మెన్‌కి కేటాయించిన భూమి 'కొనుగోలు-పొజిషన్'పై వివాదం..
- సదరు భూమిని చదును చేస్తుండగా.. బీజేపీ నేతలు మీడియా సమావేశం..
- డయల్ 100 ఫిర్యాదుతో సంఘటనా స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు..
- పోలీసుల సమక్షంలోనే ఘర్షణ.. జీవన్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై కేసులు నమోదు..

ఓ భూవివాదంలో ఇరువర్గాల నడుమ తలెత్తిన ఘర్షణ, అసభ్య పదజాలంతో తిట్టుకుని, కొట్టుకునే వరకు వెళ్లింది.. మాటా మాట పెరుగడంతో పోలీసులు ఉన్నారన్న విషయాన్నే మరిచిన ఇరువర్గాలు, పోలీసుల ఎదుటే ఒకరిపై ఒకరు చేయిచేసుకున్నారు.. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దుండిగల్ గండిమైసమ్మ మండల పరిధి, బౌరంపేట్‌లో ఓ ఎక్స్ సర్వీస్ మెన్‌కు కేటాయించిన భూమి విషయంలో గత ఏడాదిన్నరగా ఈ వివాదం కొనసాగుతోంది.. బౌరంపేట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 166/9 ప్రభుత్వ భూమిని ఎక్ సర్వీస్ మెన్‌కు కేటాయించగా..! సంబంధిత భూమిని బౌరంపేటకు చెందిన సర్గారి జీవన్‌రెడ్డి అనే వ్యక్తి కొనుగోలు చేశాడు.. 2024 జూలై నాటికే భూమి స్వాధీన పరుచుకుని తాత్కాలిక ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడు.. అయితే జీవన్‌రెడ్డి ఆధీనంలో ఉన్న భూమి సర్వే నెంబర్ 166/1 ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ..! 2024 ఆగష్టు 7న అదనపు కలెక్టర్ ఆదేశాలతో దుండిగల్ తహశీల్దార్ కూల్చివేశారు.. ప్రస్తుతం మళ్ళీ అదే స్థలంలో మట్టి నింపి చదును చేస్తున్నారని, జీవన్ రెడ్డి ఆధీనంలో ఉన్న ఈ స్థలం "ఎక్స్ సర్వీస్ మెన్‌కు" కేటాయించిన సర్వే నెంబర్ 166/9 కాదని బీజేపీ నేతలు వాదించడంతో మాటామాటా పెరిగి, పోలీసుల సమక్షంలో ఘర్షణ పడ్డారు.. పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది..



కొట్టుకుంటున్న ఇరువురిని విడిపిస్తున్న పోలీసులు..

## మీడియాతో మాట్లాడుతుండగానే..! రహదారిపైనే ఘర్షణ..

బౌరంపేట్‌లోని ఈ వివాదాస్పద భూమిలో 20 నెలల క్రితం రెవెన్యూ కూల్చేసింది.. తాజాగా అదే భూమిలో గత కొద్ది రోజులుగా చదును చేస్తున్నారన్న విషయాన్ని బీజేపీ నేతలు మీడియాతో మాట్లాడుతుండగా.. రహదారిపైనే ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడినట్టు తెలుస్తోంది.. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కొందరు బీజేపీ నేతలు, జీవన్‌రెడ్డి చదును చేస్తున్న భూమి ముందు ఉన్న శంభీపూర్- బౌరంపేట్ రహదారిపై ఘర్షణ చోటుచేసుకుంది.. మీడియాతో మాట్లాడుతూ భూమికి సంబంధించిన విషయాలు ప్రస్తావిస్తుండగా, దీనిని గమనించిన జీవన్‌రెడ్డి 100కు డయలే చేసి తన భూమివద్ద ఉన్న రోడ్డుపై కొందరు వ్యక్తులు సమావేశమై న్యూసెన్స్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు.. దీంతో దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా, అదే సమయంలో అక్కడికి జీవన్‌రెడ్డి చేరుకున్నారు.. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తనభూమిపై తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారంటూ జీవన్‌రెడ్డి నిలదీశాడు..ఈ క్రమంలో మాటామాటా పెరిగి అసభ్య పదజాలంతో ఇరువర్గాల మధ్యన, ఘర్షణ చోటుచేసుకుంది.. పోలీసుల ముందే బాహాబాహీకి దిగారు. పోలీసుల తోపాటు, ఆక్కడున్న మరికొందరు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఆగలేదు.. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదు చేయడంతో దుండిగల్ పోలీసులు జీవన్‌రెడ్డితో పాటు బౌరంపేట్‌కి చెందిన ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గండిమైసమ్మ దుండిగల్ మండలం బౌరంపేట్‌లోని ఈ భూ వివాదంపై గతంలో చర్యలు.. ప్రస్తుతం అదే స్థలంలో మళ్ళీ పనులపై మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్‌తో పెన్ పవర్ ప్రతినిధి ప్రస్తావించగా.. కబ్జాకు గురైనట్లు తేలితే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.. గతంలో బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూముల్లో, అదనపు కలెక్టర్‌తో పరిశీలించి, చర్యలు తీసుకున్న విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు..

శ్యామ్‌ప్రకాశ్.. ఆర్డీవో మల్కాజిగిరి..



పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 1 ఆగష్టు 2024
నిద్రపోతున్నారా..? పనిచేస్తున్నారా..?
సర్కార్ స్థలంలో కబ్జాలపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం..
ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మళ్లీ నిరాశ..



పెన్ పవర్
తెలంగాణ రౌండప్
8 గురువారం, ఆగష్టు 2024
సర్వే నెంబర్ ఓచోట... స్వాధీనం మరోచోట

20 నెలల క్రితం ఇదే భూవివాదంపై పెన్ పవర్ దినపత్రికలో కథనాలు..



2024 జూలై 7న రెవెన్యూ కూల్చివేతలు.. ఫైల్‌ఫోటో..




2024 జూలై 31న బౌరంపేట్‌లో పలు ప్రభుత్వ భూములు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, సర్వేయర్.. ఫైల్‌ఫోటో..



అదనపు కలెక్టర్ ఆదేశాలతో 2024 ఆగష్టు 7న రెవెన్యూ కూల్చివేతలు.. ఫైల్‌ఫోటో..

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు









**గార్ల' పెన్ పవర్' ఏప్రిల్ 12:** ఇంటర్మీడియట్ ఫలితాలలో గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల ప్రిన్సిపల్ వై రాజకుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సంధర్భంగా ఆమే మాట్లాడుతూ గార్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 26 సంవత్సరంలో చదివిన విధ్యార్దులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు వారిలో ముఖ్యంగా ఇంటర్మీడియట్ సెకండియర్ లో అత్యధిక మార్కులు సాదించిన వారిలో బై పి సి బి వినీల 965 / 1000 బైపిసి జి హేమ చంద్రిక 941 / 1000 బైపిసి కే ప్రియదర్శిని 936 / 1000 బైపిసి టీ ఉమామహేశ్వరి 912/1000 ఎంపీసీ డి ఉషారాణి 921 /1000 ఎంపీసీ పి రుషేంద్ర 9 17/1000 ఎంపీసీ బి రాజేశ్వరి 889/1000 ఎంపీసీ బి చిన్నారి 888/1000 సీఈసీ రశ్మిత 584/1000 హెచ్ ఈ సి డి అఖిల 679/1000 సెకండ్ ఇయర్ లో మొత్తం హాజరైన విద్యార్థులు 81 వీరిలో ఉత్తీర్ణత సాధించిన వారు 45 మంది విద్యార్థులు కళాశాల ఉత్తీర్ణత శాతం 55 % గా ఉందని తెలిపారు అదెవిదంగా ప్రథమ సంవత్సరం విధ్యార్దుల పలితాలలో భాగంగా ఎంపీసీ రావుక సిద్ది జైన్ 464 / 1000 బైపిసి దేవరకొండ అభిషేక్ 287/440 సీఈసీ జే సంధ్య 267 / 500 ఉత్తమ ఫలితాలు సాదించారన్నారు ప్రథమ సంవత్సరంలో మొత్తం హజరైన విధ్యార్దులు సంఖ్య 76 మందికి గాను 16 మంది ఉత్తీర్ణతా సాధించటం జరిగిందని ఉత్తీర్ణతా 21.% ఉందన్నారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# జార్జి రెడ్డి వర్ధంతి సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 12:** ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఉస్మానియా అరుణదార యువ మేధావి జార్జిరెడ్డి 54వ వర్దంతి సభలను జయప్రదం చేయాలని పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణంలో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశ విద్యార్థి ఉద్యమాల చరిత్రలో చెరగని ముద్ర జార్జ్ రెడ్డి,సమాసమాజ స్థాపనాకై, శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంగా విప్లవ పోరాట మార్గాన్ని ఎంచుకొని పెత్తందారి,భూస్వామ్య వ్యవస్థలను పెకిలించిన ధైర్యశాలి గొప్ప పోరాట యోధుడు జార్జ్ రెడ్డి అని కొనియాడారు,డెబ్భైవ దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో కులమతల పేరుతో దాడులు చేస్తూ, మహిళలపై అత్యాచారాలు చేస్తూ అరాచకాత్వానికి తెరలేపుతున్న తరుణంలో,జార్జ్ ఉస్మానియాలోకి విద్యార్థిగా ప్రవేశం పొంది అకాడమీక్స్ లో అగ్రగామిగా నిలుస్తూ,మరోవైపు ఇంతటి అరాచకాలను చూస్తూ సహించలేక,బాధితవర్గానికి అండగా ఉంటూ దాడులకు, అత్యాచారాలకు గురైన వారందరికీ బాసటగా నిలబడుతూ,భరోసాను ఇచ్చాడని 'జీనా హైతో మరణ సీఖో కదం కదం ఫర్ లాడ్నా సీఖో' అనే నినాదన్ని ఇస్తూ నిత్య చైతన్య పోరాట మార్గాన్ని వేసిన విప్లవ పోరాట యోధుడని జార్జ్ స్ఫూర్తిని ఎత్తిపట్టి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం పేరుతో,విద్యార్థుల మెదడులలో అశాస్త్రీయమైన భావాలనునాటుతూ,భారతదేశాన్ని తిరోగమాణంలో ప్రయాణింప చేసే ఈ దుచ్చర్యను ఆపేంత వరకు విద్యార్థులందరూ పోరాటాలు చేయాలన్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేష్, విద్యార్థులు పల్లవి, విజయ, మేఘన ,సంజన, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని విలీనం చేయాలి.. సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పలు కార్మికుల ప్రధాన డిమాండ్లలతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. ఏప్రిల్ 13వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగే సమావేశానికి ఆర్టీసీ యాజమాన్యం హాజరై సమ్మె నివారణకు చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి సాంబశివరావు ఆదివారం లేఖ రాశారు.

**ఆర్టీసీ కార్మికుల సమస్యలు**

'ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పలు దఫాలుగా చర్చలు జరిపినా వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. దీంతో కార్మికులు నిరవధిక సమ్మెకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం, రెండు వేతన సవరణల అమలు, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘ ఎన్నికల నిర్వహణ, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రయాణీకుల సౌకర్యం కోసం కొత్త బస్సులు కొనుగోలు చేసి సంస్థను విస్తరిస్తామన్నారు. కానీ అలాంటి హామీలు ఏవీ అమలు కాకపోవడంతో ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఆర్టీసీలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. ఈ బస్సులో పనిచేస్తున్న డ్రైవర్స్ ఆర్టీసీకి సంబంధం లేదు. ఈ బస్సుల మీద ప్రభుత్వ ఇస్తున్న సబ్సిడీ ప్రైవేట్ వ్యక్తులకే చెందుతున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వం తీసుకుని ఆర్టీసీకి ఇవ్వడం వలన ఆదాయం కూడా సంస్థకు చెందుతున్నది. ఆర్టీసీలో ప్రైవేట్ గుత్తాధిపత్యం కూడా తగ్గుతుంది' అని ఆయన తెలిపారు.

'గత 11 ఏళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంతో ఉద్యోగులపై పని భారం పడుతున్నది. దీంతో కార్మికులు తీవ్ర అనారోగ్యాలుకు గురై తున్నారు.ం

పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగస్థుల నుండి రికవరి చేసిన సుమారు రూ.1200 కోట్లను యాజమాన్యం రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపకపోవడం వలన చాలా మంది ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్లు గత 5 సంవత్సరాలుగా విడుదల కాలేదు. కార్మికులు అనేక సమస్యలు సమ్మె నోటీసులో యాజమాన్యానికి ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 9వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగిన సమావేశానికి ఆర్టీసీ యాజమాన్యం రాకపోవడంతో తిరిగి 13వ తేదీకి సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులు సమ్మెకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. కావున ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్ళకుండా చర్చలు జరిపి వారి డిమాండ్ల సాధనకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి' అని సీఎంకు రాసిన లేఖలో సాంబశివరావు పేర్కొన్నారు.

## 25వ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించండి.. మంత్రి తుమ్మలకు కార్పొరేటర్ చంద్రకళ వినతి



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరంలోని 25వ డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ డివిజన్ కార్పొరేటర్ గొల్ల చంద్రకళ వెంకట్ ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు వినతి పత్రం అందజేశారు. చర్చి కాంపౌండ్ నుండి రిక్క బజార్ వరకు రహదారి పూర్తిగా పాడైపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని మంత్రి తుమ్మలకు వివరించారు. అక్కడ సీసీ రహదారి, డ్రెయిన్ మంజూరు చేయాలని కోరారు. ఆలాగే గాంధీ పార్క్ వద్ద మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే నిరుద్యోగులకు జీవనోపాధి కలుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి తుమ్మల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పేదవాళ్లకు భరోసా హైడ్రా! 861 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** అమీన్‌పూర్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ దాదాపు పూర్తి కావాల్సి వచ్చింది. శనివారం ఉదయం మొదలు పెట్టిన కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. రాత్రిపూట ఆపేసి ఆదివారం ఉదయం మళ్ళీ హైడ్రా ప్రారంభించింది. ముఖీం సోదరుడు అజీమ్ అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనం 90 శాతం తొలగించారు. పక్కనే ఉన్న అపార్టుమెంట్లకు ఎలాంటి నష్టం జరగకుండా హైడ్రా జాగ్రత్తలు తీసుకుందని అధికారులు చెబుతున్నారు. దీంతో అక్రమ భవనం కూల్చివేతకు సమయం పడుతోందని, అలాగే 861 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వర్క్ జరుగుతోందని అధికారులు తెలిపారు. హైడ్రా అధికారులు దగ్గరుండి ఈ ఆక్రమణల తొలగింపు, ఫెన్సింగ్ నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్నారు.స్థానికులు హైడ్రాకు సహకరించడమే కాదు అభినందిస్తున్నారు. గతంలో భయం భయంగా ఉండేవాళ్లమని, ఇప్పుడు హైడ్రా రాకతో మాకు భరోసా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. తమ ఇళ్ళను కూల్చ బోమని ప్రభుత్వం భరోసా ఇచ్చిందని, ఖాళీ స్థలాలను కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసిందని తెలిపారు. తమలో ఉన్న ఆందోళనలన్నీ పటాపంచలు అయ్యాయని, హైడ్రా చర్యలు అభినందనీయం అని స్థానికులు చెబుతున్నారు. కబ్జాలు చేసి వందల ఎకరాలను మాయం చేసి వందలు, వేల కోట్ల రూపాయలను కొల్లగొట్టిన గుండాల భరతం పట్టడంలో హైడ్రా చొరవని అభినందిస్తున్నామని పలువురు సంబరాలు చేసుకున్నారు. హైడ్రా అంటే పేదవాళ్లకు భరోసా అనేది మరోసారి రుజువైందని పలువురు పేర్కొన్నారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద వైభవంగా జయంతి వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని తెలంగాణ ప్రభుత్వం వైభవంగా నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నెల 14న జరగబోయే జయంతి వేడుకల ఏర్పాట్లను ఆదివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం, పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం అనే మూడు సూత్రాల ఆధారంగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రానున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు, మొబైల్ టాయిలెట్స్, ప్రత్యేక శానిటేషన్ బృందాలు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు, పార్కింగ్‌కు విస్తృత స్థలాల కేటాయింపు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, సీసీ కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ వంటి అన్ని అంశాల్లో సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లుగా మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

125 అడుగుల అంబేద్కర్ విగ్రహంఅంబేద్కర్ జీవిత విశేషాలు, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, విద్యార్థులు, యువత కోసం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం దగ్గర సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అంబేద్కర్ వాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు యువత పెద్ద సంఖ్యలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు విచ్చేసి నివాళులు అర్పించనున్న నేపథ్యంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లను చేపట్టినట్లుగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వివరించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేలా తగిన చర్యలు చేపడుతున్నట్లుగా మంత్రి పేర్కొన్నారు.125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలందరూ సౌకర్యవంతంగా పాల్గొనేలా ప్రతి అంశంలో నాణ్యత, సమయపాలన పాటించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారి ప్రీతం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జయంతి ఉత్సవాల కమిటీ కో-చైర్మన్లు దొమ్మాటి సుదర్శన్ బాబు, మహేందర్, అనిల్, రోజారాణి, గంటా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక

- 3 పేజి తరువాయి

అని బండి సంజయ్ అన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకూ జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే 'నారీశక్తి వందన్ అధినియం'బిల్లును ప్రవేశపెట్టనున్నారు. చట్టాన్ని 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

# కేసు టేకప్ చేయాలా.. డబ్బు, మందు బాటిళ్లు పంపించు.. మీర్‌పేట్ ఎస్సై నిర్వాకం




**హైదరాబాద్ పెన్ పవర్:** కేసు పరిష్కారం కావాలా వద్దా.. అయితే ముందు మందు బాటిళ్లు పంపించు.. ఆ తర్వాత డబ్బు అరేంజ్ చెయ్.. ఇవి ఆ ఎస్సై బాధితులతో ఆడే బేరసారాలు. డిమాండ్ చేసినంత ఇవ్వకుంటే కేసును నీరుగార్చడం, ఆలస్యం చేయడం.. అవసరమైతే ఫిర్యాదు చేసినవాళ్లనే ఇబ్బందులకు గురిచేయడం రండారెడ్డి జిల్లా మీర్?పేట్ ఎస్సై స్పెషల్. విసుగు చెందిన బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో సస్పెన్షన్ కు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మీర్ పేట్ పరిధిలోని లెనిన్ నగర్ లో తన స్థలాన్ని కబ్జా చేశారని తిరుపతయ్య అనే వ్యక్తి కంప్లైంట్ ఇచ్చాడు. ఎస్సై నాగభూషణం బాధితునికి న్యాయం చేయకపోగా.. తననే డబ్బులు డిమాండ్ చేస్తూ మద్యం బాటిల్ పంపించాలంటూ వేధించాడు. మీర్?పేట్ సీఐ శంకర్ నాయక్ బాటలోనే ఎస్సైలు నడుస్తున్నారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై నాగభూషణంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఎ. జ. సజ్జనార్ ఆదేశాల మేరకు ఎస్సై నాగభూషణాన్ని ఆదివారం (2026 ఏప్రిల్ 12) హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించేందుకు శంషాబాద్ డీసీపీ రాజేష్ కు రెండు రోజుల గడువు విధిస్తూ, సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత ఎస్సైపై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

## గుడ్ న్యూస్: ఉప్పల్ స్టేడియం ముందు క్యూ లైన్‌లకు ఫుల్ స్టాప్.. ఇక నుంచి డిజిటల్ టికెట్ల ద్వారా అనుమతి




**హైదరాబాద్ పెన్ పవర్:** పోలీసు శాఖ, క్రికెట్ అసోసియేషన్ కలిసి ప్రేక్షకులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఉప్పల్ స్టేడియం ముందు ఇక నుంచి లైన్లలో నిలుచునే అవసరం లేకుండా డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టారు. 2026 ఏప్రిల్ 13 (సోమవారం) నుంచి జరగబోయే మ్యాచ్ లకు ఇక నుంచి డిజిటల్ టికెట్ల ద్వారానే అనుమతించనున్నట్లు తెలిపారు. డిజిటల్ టికెట్ల విధానానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

డిజిటల్ టికెట్ల విషయంలో పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్ స్టేడియం)లో జరుగనున్న మ్యాచ్ లన్నీ డిజిటల్ టికెట్లు ద్వారానే అనుమతించాలని నిర్ణయించారు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) మ్యాచ్‌ల సమయంలో ప్రేక్షకుల రద్దీ, తోపులాటలు, టికెట్ వెరిఫికేషన్ ఆలస్యం వంటి సమస్యలు ఎదురవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ముఖ్యంగా స్టేడియం గేట్ల వద్ద టికెట్ చెకింగ్ సమయంలో ఏర్పడే గందరగోళాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిజికల్ టికెట్ల కారణంగా ప్రేక్షకులు ఎక్కువ సేపు క్యూ లైన్లలో వెయిట్ చేయడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో పోలీసు శాఖ, క్రికెట్ అసోసియేషన్ కలిసి డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

కొత్తగా అమలు చేయనున్న ఈ విధానంలో ప్రేక్షకులు మొబైల్ ఫోన్‌లోనే టికెట్‌ను చూపించి స్టేడియంలోకి ప్రవేశించవచ్చు. లైవ్ ాు= కోడ్ స్కానింగ్ ద్వారా ప్రవేశాన్ని వేగవంతం చేయనున్నారు. దీనివల్ల గేట్ల వద్ద క్యూలు తగ్గడమే కాకుండా, సెక్యూరిటీ చెకింగ్ కూడా సులభంగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒకే నెంబర్ నుంచి ఎక్కువ టికెట్లు బుక్ చేస్తే 5 గంటలు ముందుగానే తమ ఫ్రెండ్స్ కి షేర్ చేయాలి లేని యడల ఆ టికెట్ స్కాన్ అవ్వదని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## అసలే గ్యాస్ కొరత.. అందులో ఈ ప్రమాదం ఒకటి.. సంగారెడ్డిలో పేలిన సిలిండర్



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్యాస్ కొరతతో జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. సిలిండర్ ఉన్న వాళ్లు గ్యాస్ అయిపోతే ఏంటి పరిస్థితి పొదుపుగా వాడుకుంటున్న సందర్భం. ముందు జాగ్రత్తలో భాగంగా రైస్ తో పాటు కొన్ని వంటకాలను ఎలక్ట్రిక్ కుక్కర్, ఇండక్షన్స్ స్టవ్స్ వాడుకుంటున్నారు జనాలు. ఇలాంటి పరిస్థితుల్లో సంగారెడ్డి టౌన్ లో సిలిండర్ పేలడం కలకలం రేపింది.

2026 ఏప్రిల్ 12న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో సంగమేశ్, మల్లమ్మ, బిందు, చిన్న లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ పేలినపుడు ఒక బాంబు పేలినంత శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా పేలడంతో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయని తెలిపారు. అదే విధంగా ఇంటి మీద ఉన్న నీళ్ల ట్యాంకులు కూలిపడ్డాయి. గోడలు కూలాయి. ఒక్కసారిగా వచ్చిన మంటలతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని స్థానికులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ వాడుతున్న క్రమంలో జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు పోలీసులు. వంట పూర్తయ్యాక గ్యాస్ ఆపేయడంతో పాటు.. గ్యాస్ సరఫారా కూడా ఆపేయాల్సిందిగా చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్యాస్ సేవ్ చేసుకోవాలని.. అందుకోసం లో ఫ్లేమ్ లోనే వంటలు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఫైలకు దూరంగా ఉండటమే బెటర్ అంటున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో విషాదం.. రెండు సబ్జెక్టుల్లో తప్పడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. మంచి మార్కులు వచ్చిన విద్యార్థులు ఆనందంలో మునిగి తేలుతున్న వేళ.. ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థిని సూసైడ్ చేసుకోవడం విషాదాన్ని నింపింది. ఉట్నూర్ మండలం దంతనపల్లికి చెందిన జిల్లపెల్లి సౌజన్య (17 ) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లపెల్లి సౌజన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. కూతురు చనిపోవడంతో దల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఫెయిల్ అయితే మళ్లీ రాసేదానివి.. ఎందుకింత పని చేశావమ్మా.. అంటూ బోరున విలపిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 'చెప్పుతెగుద్ది' అంటూ సీతక్క బ్లాస్ట్.. ఫైర్ అవుతున్న ప్రతిపక్షం నేతలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో సీతక్క స్టయిల్ వేరనే చెప్పాలి. ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకున్న ఆమె సాధారణంగా చాలా సౌమ్యంగా ఉంటారు. అయితే ఇటీవల అంగన్‌వాడీ ఫోన్ల కొనుగోలు విషయంలో తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు ఆమెను కలిచివేసినట్లు కనిపిస్తోంది. అందుకే ములుగు వేదికగా ఆమె అంతటి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినప్పుడు ఇలాంటి ఆవేశపూరిత ప్రతిస్పందనలు రావడం సహజం.

**'చెప్పుతెగుద్ది' సీతక్క ఫైర్!**

తెలంగాణ రాజకీయాల్లో సీతక్క అంటే ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న నాయకురాలు. నక్సలైట్ ఉద్యమం నుంచి వచ్చి ఎమ్మెల్యేగా, ఇప్పుడు మంత్రిగా ఎదిగిన ఆమె ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిని నింపింది. అలాంటి సీతక్క తాజాగా బీఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసిన స్మార్ట్ ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై ఆమె 'చెప్పు తెగుద్ది' అంటూ బహిరంగంగానే హెచ్చరించారు. ఆరోపణలు చేసేవారు ఆధారాలతో రావాలని సవాల్ విసిరారు.

**అసలేం జరిగింది?**

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలకు ఫోన్లు పంపిణీ చేశారు. అయితే, ఒక్కో ఫోన్‌ను మార్కెట్ ధర కంటే ఎక్కువకు కొనుగోలు చేసి, కమీషన్లు తీసుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. దీనిపై సీతక్క స్పందిస్తూ.. ఒక్కో ఫోన్‌ను ?11,650 కే కొనుగోలు చేశామని, దీనిపై పూర్తి పారదర్శకత ఉందని స్పష్టం చేశారు. కానీ కొందరు కావాలనే ?14,000 కు కొన్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

**'జవాబుదారీగా ఉన్నాను..'**

తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని, మేడారం జాతర పనుల సమయంలోనూ ఇలాగే ఆరోపణలు చేసి నిరూపించలేకపోయారని ఆమె గుర్తు చేశారు. 'నేను ఎక్కడా రూపాయి అవినీతి చేసినట్లు నిరూపించినా సరే.. కానీ తప్పుడు ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకోను' అని హెచ్చరించారు. ప్రతి రూపాయికి తాను జవాబుదారీగా ఉన్నానని, రాజకీయ లబ్ధి కోసం బురద చల్లడం ఆపాలని హితవు పలికారు.

**హద్దులు మీరుతోందా?**

మరోవైపు, ప్రజాస్వామ్యంలో విమర్శలకు సమాధానం చెప్పేటప్పుడు మంత్రులు వాడే భాషపై కూడా చర్చ జరుగుతోంది. 'చెప్పుతెగుద్ది' వంటి పదజాలం వాడడం ఒక మంత్రిగా సీతక్కకు సరికాదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారంలో ఉన్నవారు ఒకింత సంయమనంతో, హుందాతనంతో మాట్లాడాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. రాజకీయం వేరు, అధికారిక హోదా వేరు అని గుర్తు చేస్తున్నారు. అంగన్‌వాడీ ఫోన్ల కొనుగోలు వ్యవహారం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. సీతక్క తన నిజాయితీని చాటుకోవడానికి ప్రయత్నిస్తుండగా, విపక్షాలు మాత్రం లోతుగా విచారణ జరపాలని కోరుతున్నాయి. నిజంగానే పారదర్శకంగా కొనుగోలు జరిగి ఉంటే ప్రభుత్వం ఆ వివరాలను బహిరంగపరచడం ద్వారా ఈ వివాదానికి ముగింపు పలకవచ్చు. కానీ, ఇలాంటి ఘాటు వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

# 16 ఏళ్లకే అక్క లతా మంగేష్కర్ పీఏతో ప్రేమ పెళ్లి... ఆశా భోంస్లే జీవితంలో ఏం జరిగింది?

- 16 ఏళ్లకే ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆశా భోంస్లే
- ఈ వివాహంతో సోదరి లతా మంగేష్కర్‌తో తీవ్ర విభేదాలు
- మొదటి భర్తకు విడాకులిచ్చి, ఆర్.డి. బర్మన్‌ను పెళ్లాడిన ఆశా
- నిబంధనలను ధిక్కరించి సొంత మార్గాన్ని ఎంచుకున్న గాయని
- ప్రేమ, కుటుంబ కలహాలతో నాటకీయంగా సాగిన ఆమె జీవితం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సినీ సంగీత ప్రపంచంలో తన గాత్రంతో చెరగని ముద్ర వేసిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే. "పర్దే మే రెహ్నే దో", "చురా లియా హై తుమ్నే" వంటి ఎన్నో అద్భుత గీతాలతో సంగీత ప్రియుల హృదయాల్లో ఆమె సుస్థిర స్థానం సంపాదించారు. అయితే, ఆమె పాట ఎంత మధురమో, ఆమె వ్యక్తిగత జీవితం అంత నాటకీయం. ప్రేమ, తిరుగుబాటు, కుటుంబ కలహాలు, వియోగం వంటి ఎన్నో ఎత్తుపల్లాలతో ఆమె జీవితం ఓ సినిమా కథను తలపిస్తుంది. చిన్నతనం నుంచే నిబంధనలను పాటించడం కంటే, తన మనసుకు నచ్చిందే చేయడం ఆశా భోంస్లే నైజం.కేవలం 16 ఏళ్ల వయసులో ఆమె తీసుకున్న ఓ సాహసోపేత నిర్ణయం కుటుంబంలో పెను తుఫాను సృష్టించింది. తన సోదరి, గానకోకిల లతా మంగేష్కర్ వద్ద సెక్రటరీగా పనిచేస్తున్న 31 ఏళ్ల గణపత్‌రావ్ భోస్లేతో ఆమె ప్రేమలో పడ్డారు. లతా ఇంటికి గణపత్‌రావ్ తరచూ వస్తుండటంతో వారి మధ్య పరిచయం పెరిగి, అది ప్రేమగా మారింది. చివరికి వారు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

అయితే, ఈ సంబంధాన్ని ఆమె కుటుంబం, ముఖ్యంగా లతా మంగేష్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు. కుటుంబ సభ్యుల అభీష్టానికి వ్యతిరేకంగా ఆశా భోంస్లే, గణపత్‌రావ్‌ను వివాహం చేసుకున్నారు. ఈ నిర్ణయంతో సోదరీమణుల మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది. చాలా కాలం పాటు వారిద్దరూ మాట్లాడుకోలేదు. కుటుంబానికి దూరమై, ఒంటరిగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఆశా, ఆ సమయంలో తీవ్రమైన ఒంటరితనాన్ని, భావోద్వేగ సవాళ్లను ఎదుర్కొన్నారు.

ఆశా, గణపత్‌రావ్ దంపతులకు ముగ్గురు పిల్లలు జన్మించారు. కానీ వారి వైవాహిక జీవితం సజావుగా సాగలేదు. కాలక్రమేణా వారి బంధం బీటలు వారింది. చివరికి వారు విడాకులు తీసుకుని విడిపోయారు. ఇది ఆమె జీవితంలో మరో కష్టమైన దశ అయినప్పటికీ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

ఆ తర్వాత, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.డి. బర్మన్‌తో ఆమెకు సంగీతం ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 1980లో వారిద్దరూ వివాహం చేసుకున్నారు. ఆ సమయానికి ఆశా వయసు ఆర్.డి. బర్మన్ కంటే ఆరేళ్లు ఎక్కువ. అంతేకాకుండా, బర్మన్‌కు ఇదివరకే వివాహం జరగడం, ఆయన కుటుంబం మొదట ఈ సంబంధాన్ని వ్యతిరేకించడం వంటి అడ్డంకులు ఎదురయ్యాయి. అయినప్పటికీ, వారిద్దరూ ఒక్కటయ్యారు. వారిద్దరి కాంబినేషన్‌లో ఎన్నో అజరామరమైన గీతాలు పుట్టాయి.

కొంతకాలం తర్వాత ఆర్.డి. బర్మన్‌తోనూ ఆమె విడిగా ఉన్నప్పటికీ, వారి మధ్య అనుబంధం చివరి వరకు కొనసాగింది. కష్టాలను ఎదుర్కొని నిలబడటం, సొంత నిర్ణయాలకు కట్టుబడటం, ప్రేమ కోసం పోరాడటం.. ఇవన్నీ ఆశా భోంస్లే జీవితాన్ని నిర్వచించాయి. ఆమె స్వరంలోని గాంభీర్యం వెనుక, ఆమె జీవితంలోని ఎన్నో అనుభవాలు, పోరాటాలు దాగి ఉన్నాయి.

# బెజవాడలో అమానుషం.. పబ్లిక్ టాయిలెట్స్ లో పసి ప్రాణాల్ని వదిలేసింది



**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడలో అమానుష ఘటన ఒకటి చోటు చేసుకుంది. ముక్కపచ్చలారని పసికందును పబ్లిక్ టాయిలెట్స్ వద్ద వదిలేసి వెళ్లిన మహాతల్లి పాషాణ మనసు తీరు షాకింగ్ గా మారింది. పసిపిల్లను ఎత్తుకొని ఆటో ఎక్కిన ఒక మహిళ.. క్రిష్ణలంక స్టేషన్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్ వద్ద ఆటోను ఆపేసింది. బాత్రూంకు వెళ్లాలని చెప్పిన సదరు మహిళ.. ఆ పసికందును టాయిలెట్ వద్ద వదిలేసి.. అడ్డుగా ఒక బకెట్ పెట్టి.. తన దారిన తాను వెళ్లిపోయింది. టాయిలెట్ ను శుభ్రం చేసేందుకు వచ్చిన శానిటేషన్ సిబ్బంది పసికందును చూసి ఒక్కసారి షాక్ తిన్నారు. ముక్కపచ్చలారని చిన్నారిని అలా వదిలేసి వెళ్లిపోతారా? అన్న షాక్ కు గురైన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఉదంతంపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ జరుపుతున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా మహిళ ప్రయాణించిన ఆటోను గుర్తించి.. ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆటోలో ఆ మహిళ విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద దిగినట్లుగా గుర్తించారు. ఆ మహిళఎవరు? ఎక్కడ పసికందును ప్రసవించింది? ఎందుకు వదిలేసి వెళ్లిపోయింది? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు. కారణం ఏమైనా.. పసికందును అంత కర్కశంగా వదిలేసిన మహాతల్లి తీరును పలువురు తప్పు పడుతున్నారు.

# పులివెందులలో వాళ్లపై పోలీస్ మార్క్.. అదరగొట్టేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. సామాన్యులను భయభ్రాంతులకు గురి చేసే వారికి వినూత్న రీతిలో ట్రీట్ మెంట్ ఇవ్వ?వలసిన అవసరం ఉంది. తాజాగా వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల పోలీసులు ఇదే తీరును ప్రదర్శించారు. మద్యం మత్తులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. అల్లర్లకు పాల్పడిన ఎనిమిది మందికి పగలే చుక్కలు కనిపించేలా.. పోలీసులు వారికి తమదైన ట్రీట్ మెంట్ ను ఇచ్చారు. నడి వీధిలె నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లారు.నాలుగు రోజు లక్రితం మద్యం మత్తులో వీరంగం వేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సీన్ రీ కన్ స్ట్రక్షన్ చేసే ప్రక్రియలో భాగంగా పులివెందుల పూల అంగళ్ల కూడలి నుంచి నడిపించుకుంటూ పాత బస్టాండ్ వరకు తీసుకొచ్చారు. పోలీసులు తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పులివెందుల ప్రజలకు ఈ తీరు కొత్తగా ఉండటమే కాదు.. తమకు తిరుగే లేదన్నట్లుగా వ్యవహరించే వారి పీచమణిగేలా పోలీసుల ట్రీట్ మెంట్ ఉందని చెబుతున్నారు.అల్లర్లకు పాల్పడే వారికి.. అసాంఘిక శక్తులను వదిలి పెట్టేది లేదంటూ డీఎస్పీ మురళీనాయక్ పేర్కొన్నారు. ఇంతకూ జరిగిందేమంటే.. పులివెందులలోని పాతబస్టాండ్ వద్ద జగదీశ్ అనే వ్యక్తిపై తిరుపాల్.. మరికొందరు మద్యం మత్తులో దాడి చేశారు. వీరికి గతంలోనూ గొడవలు ఉన్నాయి. తిరుపాల్ – జగదీశ్ మధ్య శత్రుత్వం ఉంది. రెండేళ్ల క్రితం అరటి పండ్ల వ్యాపారంలో హమాలీల సంఘం ఏర్పాటులో వివాదం ఉంది.ఈ నేపథ్యంలో జగదీష్ పోలీసులకు కంప్లైంట్ చేశాడు.కానీ.. ఆ తర్వాత దాన్ని వెనక్కి తీసుకున్నారు.

తాజాగా జగదీష్ తన భార్యతో గొడవలు నెలకొన్న నేపథ్యంలో ఒక బార్ కు వెళ్లి మద్యం తాగుతున్నాడు. అదే సమయంలో తిరుపాల్ అక్కడకు రావటం.. అతడ్ని చూసినంతనే బూతులు తిట్టటంతో.. ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో తిరుపాల్ తన అనుచరులతో కలిసి కర్రలతో దాడి చేశాడు. దీంతో..జగదీష్ ఫిర్యాదును పరిగణలోకి తీసుకొన్న పోలీసులు తిరుపాల్ తో పాటు అతడి అనుచరులను అదుపులోకి తీసుకొని.. పులివెందుల రోడ్ల మీద నడిపించారు. అసాంఘిక శక్తుల విషయంలో కరకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్న వ్యాఖ్య వినిపిస్తోంది.

# ఏడాదిలో అంత భారీగా తిరుమల శ్రీవారి దర్శనాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2025–26లో భక్తులు ఎంత భారీగా స్వామి వారిని దర్శించుకున్నారన్న లెక్కలు బయటకు వచ్చాయి. అంతేకాదు.. శ్రీవారి హుండీ ఆదాయం భారీగా పెరిగింది. అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవటంతో పాటు.. పక్కా ప్లానింగ్ తో భారీగా వస్తున్న భక్తులకు తగ్గట్లు దర్శనాల కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నట్లుగా చెప్పాలి. 2023–24, 2024–25లో రోజుకు సగటున 70 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా.. 2025–26లో మాత్రం అందుకు భిన్నంగా రోజుకు 73 వేలమంది భక్తులు దర్శించుకోవటం గమనార్హం. గత ఏడాది జూన్ లో శనివారాల్లో సగటున 90–95 వేల మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏడాదశి సందర్భంగా పది రోజుల్లో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే అదనంగా 1.40 లక్షల మంది స్వామి వారి దర్శనం చేస్సుకోవటం గమనార్మం. ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తూ.. క్యూలైన్లలో భక్తులు రద్దీ.. కంపార్ట్ మెంట్ల వెయింటింగ్ సమాయాన్ని చూసి.. ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునేలా.. ఎక్కువ మంది భక్తులకు స్వామి వారి దర్శనం జరిగేలా అధికారులు నిర్ణయం తీసుకుంటున్నారు. దీంతో స్వామి వారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోంది. సాధారణంగా స్వామి వారిని దర్శించుకునే భక్తుల రద్దీ జులై.. ఆగస్టులో ఉంటుంది. ఆ నెలల్లోనే స్వామి వారి హుండీ ఆదాయం రూ.120 కోట్లు దాటుతుంది. కానీ.. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా ఆర్నెల్లు హుండీ ఆదాయం.. ప్రతి నెలా రూ.120 కోట్లకు పైగా నమోదు కావటం విశేషం.

మొత్తంగా ఏడాదిలో హుండీ ఆదాయం ర.1420 కోట్లకు దాటింది. లడ్డూ విక్రయాల సంఖ్య కూడా భారీగా పెరిగింది. 2024–25లో 12.49 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025–26లో 13.95 కోట్ల లడ్డూ అమ్మకాలు సాగాయి. 2023–24లో రోజుకు సగటున 1.87 లక్షల మందికి అన్నప్రసాదాలు అందించగా.. 2024–25లో సగటున రోజుకు 2.21 లక్షల మందికి అన్నప్రసాదాలు అందించారు.


2025–26లో ఈ సంఖ్య ఏకంగా 2.85 లక్షలకు చేరుకోవటం విశేషం. బంగారు.. వెండి డాలర్ల ఆదాయం కూడా భారీగా పెరిగింది. 2024–25లో బంగారు డాలర్ల అమ్మకాలతో రూ33.88 కోట్లు.. వెండి డాలర్ల అమ్మకాలతో రూ.2.7 కోట్ల ఆదాయం వచ్చింది. 2025–26లో ఈ ఆదాయం రూ.56.10 కోట్లు (బంగారు డాలర్ల అమ్మకాలపై) రూ.5.22 కోట్లు (వెండిడాలర్ల అమ్మకాలపై) ఆదాయం స్వామి వారికి సమకూరింది. స్వామికి వచ్చే ఆదాయాల్లో పెద్ద ఎత్తున పెరుగుతోంది.. బంగారు, వెండి డాలర్ల అమ్మకాల మీదనే కావటం గమనార్హం.

# వైసీపీ మావిగాన్ : కమ్మ వర్సెస్ కాపు ఇష్యూ గానా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అమరావతి రాజధాని విషయంలో తనదైన శైలిలోనే ముందుకు సాగుతోంది. మావిగాన్ అన్నది వైసీపీ యధాలాపంగా అన్నదా అంటే కాదు అని తెలుస్తోంది. తాము అనుకున్నట్లుగానే మావిగాన్ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. చిత్రమేంటి అంటే అమరావతి కంటే మావిగాన్ కి జనాల మద్దతు ఉందని వైసీపీ భ్రమించడం. నిజానికి ఇది అతి పెద్ద ట్రోల్ కంటెంట్ గా మారి సోషల్ మీడియాలో స్ప్రెడ్ అయింది. దాని వల్ల పాజిటివిటీ కంటే నెగిటివిటి వ్యాప్తి చెందుతోంది. కానీ వైసీపీ మాత్రం మావిగాన్ అన్న దాని మీద జనాలు పెద్ద ఎత్తున ఆదరణ కనబరుస్తున్నారని అందుకే టీడీపీలో వణుకు పుడుతోంది అని అంటోంది.

**సెల్ఫ్ గోల్ వేసుకుంటూనే :**

అయితే మావిగాన్ విషయంలో వైసీపీ సెల్ఫ్ గోల్ వేసుకుందని టీడీపీ వర్గాలు అంటున్నాయి. ఈ విషయం తెలిసినా తెలియనట్లుగా అంతా బాగానే ఉంది తమ డిమాండ్ కి మద్దతు లభిస్తోందని చెప్పుకుని ఆత్మ సంతృప్తి చెందుతోందని టీడీపీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వైసీపీ అయితే గత వారం పది రోజులుగా మావిగాన్ ని ఒక బలమైన స్లోగన్ గా తమకు దాని వల్ల వేయి రెట్లు రాజకీయ బలం వచ్చినట్లుగా చేసుకుంటున్న ప్రచారాన్ని చూసి అంతా ఆశ్చర్యపోతున్నారు. నిజానికి ఇది రాజధాని ఎంపిక సమయం కాదని అంతా అంటున్న మాట. ఇక అమరావతికి రాజధాని చట్టబద్ధత వచ్చి నిర్మాణాలు వేగంగా సాగుతున్న వేళ వైసీపీ వింత పోకడలతో కొత్త ప్రతిపాదనలతో తానుగా గందరగోళంలో పడుతోంది అని అంటున్నారు.



**సామాజిక చర్చగా :**

ఇదిలా ఉంటే మావిగాన్ లో ఫస్ట్ అక్షరం మచిలీపట్నం ఉంది. అలా మచిలీపట్నానికి రాజధాని హోదా ఇవ్వాలని అభివృద్ధి చేయాలని తాము కోరుతూంటే కూటమి ప్రభుత్వం మాత్రం అంతా అమరావతిలోనే అంటూ ముందుకు సాగుతోందని వైసీపీ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. కాపులు అధికంగా ఉన్న ప్రాంతంగా మచిలీపట్నం ఉంది కాబట్టి టీడీపీ వ్యతిరేకిస్తోంది అని వైసీపీ శ్రేణులు స్థానికంగా ప్రచారం చేస్తున్నారు అని అంటున్నారు. దాంతో ఇది సామాజిక సమస్యగా మారేలా చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. దీంతో అలెర్ట్ కావాల్సిన అవసరం టీడీపీకి ఉందని అంటున్నారు.

**వైసీపీకి అక్కడ దెబ్బ :**

మావిగాన్ అంటూ ఎండమావులలో నీటిని వెతికే భ్రమలో వైసీపీ ఒక వైపు ఉందని విమర్శలు వస్తున్నాయి. అదే సమయంలో మూడు రాజధానులు అంటూ ఉత్తరాంధ్రకు విశాఖ, రాయలసీమకు కర్నూలు న్యాయ రాజధాని అని ఊరించిన వైసీపీ ఇపుడు మావిగాన్ అని మాట్లాడడంతో తన స్టాండ్ మార్చుకోవడంతో ఆయా ప్రాంతాలలో వైసీపీకి రాజకీయంగా ఇబ్బంది వస్తుందని అంటున్నారు. వైసీపీ ఎంతగా మావిగాన్ అని ప్రచారం చేస్తూ పోతే అంతలా రాజకీయ నష్టం ఈ ప్రాంతాలలో ఉంటుందని అదే సమయంలో మావిగాన్ ప్రాంతంలో రాజకీయంగా వైసీపీకి ఒరిగేది ఏమీ ఉండదని విశ్లేషిస్తున్నారు. మొత్తం మీద వైసీపీ రాజధాని విషయంలో తరచూ స్టాండ్ మార్చుకోవడం కొత్త పేర్లతో జనంలోకి రావడంతో జగన్ నిలకడలేని తనం మీద వైసీపీకి ఏపీ రాజధాని విషయంలో ఉన్న చిత్తశుద్ధి నిబద్ధత వంటివి తెలియచేస్తున్నాయని అంటున్నారు.

# జగన్ దెబ్బకు చంద్రబాబుకు మైండ్ బ్లాక్ అయినట్లుందిగా?




**హైదరాబాద్ పెన్ పవర్:**వైఎస్ జగన్ మావిగన్ ప్రతిపాదన తెచ్చి ఒకరకంగా అమరావతికి అడ్డంగా నిలబడ్డట్టే కనపడుతుంది. జగన్ వ్యాఖ్యలు చూసిన వారికి తొలుత జోక్ గా అనుకున్నప్పటికీ రాను రాను దాని వెనక ఉన్న సీరియస్ నెస్ అయింది. అమరావతిలో అన్ని లక్షల కోట్లు.. అదీ చంద్రబాబు హయాంలో ఖర్చు చేయడం జగన్ కు ఏమాత్రం ఇష్టం లేదు. అంతే కాకుండా అమరావతిలో పెట్టుబడులు రాకుండా ఉండేందుకే జగన్ మావిగన్ ప్రతిపాదన తెచ్చారన్నది మాత్రం వాస్తవం. ఇదే విషయాన్ని కూటమి నేతలు సయితం అంగీకరిస్తున్నారు. అమరావతిలో కేవలం ప్రభుత్వ భవనాలు వచ్చినంత మాత్రాన భూముల ధరలు పెరగవు. అలాగే ఏ మాత్రం రాజధాని అడుగు ముందుకు పడదు.

**మెడికల్ కళాశాలల విషయంలోనూ...**

గతంలో జగన్ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించాలని చంద్రబాబు చేసిన ప్రయత్నాన్ని కూడా ఇదే రకంగా అడ్డుకున్నారు. ఆ విషయంలో అయితే మెడికల్ కళాశాలలకు ఇంత వరకూ టెండర్లు రాకపోవడానికి కారణం జగన్ కాక ఇంకెవరన్న ప్రశ్నకు కూటమి నేతల నుంచి కూడా సమాధానం లేదు. ఎందుకంటే తాను మళ్లీ అధికారంలోకి వస్తే మెడికల్ కళాశాలలన్నింటినీ ప్రభుత్వ పరం చేస్తానని, అవసరమైతే చట్టపరంగా ముందుకు వెళతానని జగన్ హెచ్చరించి టెండర్లు రాకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో అమరావతి విషయంలోనూ మావిగన్ ప్రతిపాదనతో ముందుకు వచ్చారు.

**పెట్టుబడి దారులకు చేరడంతో...**

నిజానికి మావిగన్ లో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి చేయాలన్నది జగన్ ప్రతిపాదన. మచిలీపట్నాన్ని పక్కన పెడితే సీఆర్డీఏ పరిధిలో ఇవన్నీ ఉన్నాయి. కొత్తగా ఏమీ లేదు. కాకుంటే అమరావతిలో పెట్టుబడులు వస్తే త్వరగా డెవలెప్ అయితే ఆ క్రెడిట్ చంద్రబాబుకు వెళుతుందన్న బాధ, ఆక్రోశంతో కొత్త ప్రతిపాదన తెచ్చాడు. తాను అమరావతికి వ్యతిరేకం కాదంటూనే.. తాను తిరిగి వస్తే చట్టాన్ని ఎందుకు మార్చలేనని ప్రశ్నించి ఇన్వెస్టర్లలో మరింత అనుమానాలను జగన్ లేపగలిగాడు. జగన్ ఒకరకంగా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చంద్రబాబు ను అడ్డుకుంటూ తన వ్యూహాలతో ముందుకు వెళుతున్నాడు. జగన్ అమరావతి బెదిరింపులు పెట్టుబడి పెట్టేవారి చెవులకు ఎప్పుడో చేరాయి. అది చాలు. అందుకే వైసీపీ నేతల చేత మావిగన్ నామస్మరణ చేయిస్తూ పెట్టుబడులు అమరావతి వైపు రాకుండా అడ్డుకుంటున్నారన్న వాదన ఉంది. ఏతా వాతా నష్టపోయేది మాత్రం.. పాపం భూములిచ్చిన రైతన్నలే.

# ఉద్యోగులు కూటమి వైపేనా.. చంద్రబాబు ఆలోచన అదేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను దగ్గరకు చేర్చుకుంటుంది. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు దూరం పెడితే కూటమి ప్రభుత్వం మాత్రం అక్కున చేర్చుకుంటుంది. ఏ ఎన్నికల్లో అయినా.. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కూడా ప్రభుత్వ ఉద్యోగులది కీలక పాత్ర. వారిని అక్కున చేర్చుకోవడంతో గత ప్రభుత్వానికి తమ పాలనకు మధ్య వ్యత్యాసం చూపిస్తే చాలు తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కావచ్చు.. సాధారణ ఎన్నికల్లోనూ గెలుపునకు వారు ముఖ్య భూమిక పోషిస్తారు. నిత్యం ప్రజల్లో తిరిగే ఉద్యోగులు మౌత్ టాక్ తో ప్రభుత్వ పాలన పట్ల పాజిటివ్ టాక్ తేగలరన్నది చంద్రబాబు భావన.

**ప్రతి నెల ఒకటో తేదీ...**

అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. గతంలో మాదిరిగా ఉద్యోగులను వేధించకుండా, సస్పెన్షన్లు వంటివి చేయకుండా ఎక్కువగా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షలతోనే చంద్రబాబు సరిపెడుతున్నారు. మరొకవైపు గత ప్రభుత్వంలో జీతం ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నుంచి ఒకటో తేదీ నాడు నిధులు జమ అవుతాయన్న నమ్మకాన్ని కలిగించారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో బకాయిలు పెట్టిన దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. దీంతో చాలా వరకూ ఉద్యోగులు ఆనందం లో ఉన్నారు.

**రిటైర్డ్ అయిన ఉద్యోగులకు...**

గత ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లింపులు జరపలేదు.ప్రావిడెంట్ ఫండ్ కింద 1,847.83 కోట్లు, గ్రాట్యుటీ కింద 3,411.03 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద 1,800 కోట్లు, పోలీసులకు అదనపు సరెండర్ లీవుల కింద 223.47 కోట్లు విడుదల చేశారు. గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ నిమిత్తం 4,793 మంది ఉద్యోగులకు రూ.76 కోట్ల చెల్లింపులు జరిగాయి. మొత్తం 7,059 కోట్ల మేరకు బిల్లుల చెల్లింపు చేపట్టింది. తాజాగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు భారీ ఊరట లభించింది. పెండింగ్‌లో ఉన్న గ్రాట్యూటీ మరియు సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు ప్రారంభమయ్యాయి. దాదాపు 2950 కోట్ల చెల్లింపులు విడుదలయ్యాయి.ఈ మొత్తాలు సంబంధిత రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. సర్వీస్‌లో ఉన్న పోలీసు ఉద్యోగుల సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో ఉద్యోగ వర్గాలు ప్రభుత్వ అనుకూలంగా మారే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఆల్ ఇన్ వన్ స్మార్ట్ గ్లాసెస్.. స్పీకర్, ఇయర్ ఫోన్స్ అన్నీ ఇందులోనే..



చాలామంది డ్రైవింగ్, జాగింగ్ చేస్తూ, బైక్‌పై వెళ్తూ మ్యూజిక్ వినాలి, కాల్స్ మాట్లాడాలి అనుకుంటారు. కానీ.. ఇయర్ ఫోన్స్ పెట్టుకుంటే చెవులు బ్లాక్ అయ్యి, వెహికల్స్ సౌండ్స్ వినిపించవు. అలాంటివాళ్లు ఈ స్మార్ట్ గ్లాసెస్‌ని ట్రై చేయొచ్చు. దీన్ని పీట్రాన్ అనే కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఈ స్టైలిష్ స్మార్ట్ గ్లాసెస్‌లో ఓపెన్--ఇయర్ ఎయిర్ కండక్షన్ ఆడియో ఫీచర్ ఉంది. అది బ్లూటూత్ 5.4 టెక్నాలజీతో పనిచేస్తుంది. ఇందులోని 10ఎంఎం డ్రైవర్ల ద్వారా ఇయర్ స్పీకర్లు పెట్టుకోకుండానే స్టీరియో సౌండ్ వినిపిస్తుంది. దాంతోపాటే ఇతర సౌండ్స్ (ట్రాఫిక్, హార్న్) వినిపిస్తాయి.

బిల్ట్-- ఇన్ హెచ్‌డీ మైక్‌తో కాల్స్ కూడా మాట్లాడొచ్చు. దీని బరువు కేవలం 34 గ్రాములు మాత్రమే. అద్దాలు యూవీ ప్రొటెక్షన్‌తో వస్తాయి. ఒక్కసారి ఫుల్ చార్జ్ చేస్తే దాదాపు 8 గంటలసేపు పాటలు వినొచ్చు. మాగ్నెటిక్ టచ్ చార్జింగ్ టెక్నాలజీతో 1.5 గంటల్లో ఫుల్ చార్జ్ అవుతుంది. దీనికి ఈజీ టచ్ కంట్రోల్స్ కూడా ఉన్నాయి.

# షాక్ ప్రూఫ్ బాడీతో 3 పిన్ ప్లగ్ ట్రావెల్ అడాప్టర్..




రైలు ప్రయాణాలు చేస్తున్నప్పుడు, కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఫోన్‌కు చార్జింగ్ పెట్టుకోవడానికి కాస్త ఇబ్బంది పడుతుంటాం. ఎందుకంటే.. చార్జింగ్ అడాప్టర్ ప్లగ్ చేసేందుకు పవర్ సాకెట్లు అందుబాటులో ఉన్నప్పటికీ ఫోన్‌ని పెట్టేందుకు సరైన ప్లేస్ దొరకదు. అలాంటప్పుడు ఈ ట్రావెల్ అడాప్టర్‌ని వెంట తీసుకెళ్తే సరిపోతుంది. దీన్ని గోల్డ్ మెడల్ అనే కంపెనీ తీసుకొచ్చింది. ఇది యూనివర్సల్ 3--పిన్ ఇంటర్నేషనల్ సాకెట్, 2- పిన్ సాకెట్‌తో వస్తుంది. కాబట్టి ప్రపంచంలోని చాలాదేశాల ప్లగ్స్‌కు సపోర్ట్ చేస్తుంది. రెండు డివైజ్?లకు ఒకేసారి పవర్ అందించొచ్చు. దీనికి రబ్బరు ప్యాడ్ గ్రిప్ ఉన్న మొబైల్ స్టాండ్ (హోల్డింగ్ ట్రే) ఉంటుంది. ఫోన్‌ను అందులో పెట్టుకుని చార్జ్ చేస్తూ వాడుకోవచ్చు. పవర్‌ని ఇండికేట్ చేసేందుకు దీనికి ఎల్‌ఈడీ ఉంటుంది. షాక్ ప్రూఫ్ బాడీతో వస్తుంది.

# హ్యాండ్ మసాజర్.. టచ్ స్క్రీన్ తో ఆపరేట్.. ఈజీగా రిలాక్స్ కావొచ్చు..



కొందరు ఉద్యోగులు రోజంతా కంప్యూటర్ ముందు కూర్చుని, కీబోర్డ్‌ని నొక్కుతూ ఉంటారు. అలాంటివాళ్లకు చేతులు ముఖ్యంగా వేళ్లు, మణికట్టు భాగంలో బాగా నొప్పి వస్తుంటుంది. అప్పుడు ఈ మసాజర్‌లో కాసేపు చేయి పెడితే చాలు.. ఉపశమనం కలుగుతుంది. దీన్ని అర్బోలీఫ్? అనే కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఇది సాధారణ హ్యాండ్ మసాజర్లలా కాకుండా, హీట్, కంప్రెషన్‌తో మసాజ్ చేస్తుంది. వేళ్లు, అరచేయి, మణికట్టు, ముంజేయిని కవర్ చేసేందుకు నాలుగు ప్రత్యేక ఎయిర్‌బ్యాగ్ జోన్‌లు ఉంటాయి. హీట్ థెరపీ మోడ్‌ని 3 లెవెల్స్‌లో 35, 40, 45 సెంటిగ్రేడ్లలో అడ్జస్ట్ చేసుకోవచ్చు. ఇందులో ప్రత్యేకంగా 6 మసాజ్ మోడ్స్, 6 ఇంటెన్సిటీలు, 2 వైబ్రేషన్ ఆప్షన్లు ఉంటాయి. నచ్చినట్టు కస్టమైజ్ చేసుకోవచ్చు. దీనికి ఉండే ఎల్‌ఈడీ టచ్ స్క్రీన్ ద్వారా ఆపరేట్ చేయొచ్చు. టైమర్ కూడా సెట్ చేసుకోవచ్చు. దీంతో మసాజ్ చేసుకోవడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. నొప్పులు తగ్గి రిలాక్స్ అవుతారు. కార్పెల్ టన్నెల్, ఆర్థరైటిస్ ఉన్నవాళ్లకు, రోజూ చేతిపై ఒత్తిడి పడే వాళ్లకు అంటే గంటల తరబడి మొబైల్ ఆపరేట్ చేసేవాళ్లకు, ఎక్కువగా వంటలు వండేవాళ్లకు ఇది బాగా ఉపయోగపడుతుంది. ఆఫీసులోనైనా, ట్రావెల్ చేస్తున్నప్పుడైనా ఈజీగా తీసుకెళ్లొచ్చు.

ధర రూ. 5,699

## యోకోహామా వైజాగ్ ప్లాంటులో మరింత ఉత్పత్తి




జపాన్‌కు చెందిన టైర్ల తయారీ సంస్థ యోకోహామా వైజాగ్‌లోని తన ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 శాతం నుంచి 70 శాతానికి పెంచామని ప్రకటించింది. గతంలో రోజుకు రెండు వేల టైర్లను తయారు చేసిన ఈ సంస్థ ఇప్పుడు రోజుకు ఐదు వేల టైర్లను ఉత్పత్తి చేస్తోంది. ఇక్కడ చిన్న కార్లు మొదలుకొని, ఎస్‌యూవీల వరకు అన్ని రకాల టైర్లను తయారు చేస్తున్నారు. భారత్‌లో రీప్లేస్‌మెంట్ మార్కెట్‌లో డిమాండ్ పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు మార్కెటింగ్ హెడ్ గౌరవ్ మహాజన్ తెలిపారు. ఓఈఎం విభాగంలో మారుతి సంస్థకు టైర్లను సరఫరా చేస్తున్నారు. వైజాగ్ ప్లాంట్ కోసం ఇప్పటికే రూ.750 కోట్లు పెట్టుబడి పెట్టారు. యుద్ధం వల్ల ముడి పదార్థాల సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఉన్నా, రోడ్ల నాణ్యత మెరుగుపడటం వల్ల టైర్లకు ఆదరణ పెరుగుతోంది. ఈ ప్లాంట్ వార్షిక సామర్థ్యం 17 లక్షల యూనిట్లని మహాజన్? వివరించారు.

# సాఫ్ట్‌వేర్ జాబ్ కోసం గట్టిగా ట్రై చేస్తున్న ఫ్రెషర్స్‌కు TCS బంపర్ ఆఫర్




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న ఫ్రెషర్స్?కు గుడ్ నర్సీస్ చెప్పింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ పాతిక వేల మంది ఫ్రెషర్స్‌ను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ౫జూ డిసైడ్ అయింది. డిమాండ్ కండీషన్స్?ను బట్టి పాతిక వేలకు మించి కూడా ఫ్రెషర్స్‌ను తీసుకోవాలని కంపెనీ భావిస్తున్నట్లు ౫జూ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ కె.కృతివాసన్ తెలిపారు. 2025లో టీసీఎస్?లో లేఆఫ్స్?కు కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని కృతివాసన్ అన్నారు. ప్రాజెక్ట్ అమలులో మార్పుల కారణంగా ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల అవసరం తగ్గడంతో, కంపెనీ ప్రధానంగా సీనియర్ స్థాయిలలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించిందని ఆయన చెప్పారు. టీసీఎస్‌లో కెరీర్ వృద్ధికి పనితీరే కీలక అంశమని, నిరంతరం పరిస్థితులకు అనుగుణంగా మారుతూ.. ఉత్తమ పనితీరును కనబరిచే ఉద్యోగులకు టీసీఎస్‌లో మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు.కంపెనీ నుంచి బయటకు వెళ్లే ఉద్యోగుల శాతం (అట్రిషన్) 13.7 శాతానికి తగ్గిందని, ఈ నెల నుంచి సంస్థ వ్యాప్తంగా జీతాల పెంపును అమలు చేస్తున్నట్లు ౫జూ ఇప్పటికే ప్రకటించింది. కంపెనీ ఈసారి 2, 356 మంది ఉద్యోగులను చేర్చుకుంది. దీంతో 2026 మార్చి నాటికి కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,84,519కి చేరింది. టీసీఎస్ ఎండీ కృతివాసన్ మాట్లాడుతూ వరుసగా మూడో క్వార్టర్‌లోనూ వృద్ధిని సాధించామని చెప్పారు. ప్రధాన మార్కెట్లు, అన్ని రంగాల్లో కంపెనీ పనితీరు బాగుందని వివరించారు. ఈ క్వార్టర్?లో టీసీఎస్ 12 బిలియన్ డాలర్ల విలువైన కొత్త ఒప్పందాలను కుదుర్చుకుంది. మార్చి క్వార్టర్?లో కంపెనీ నికర లాభం 12.22 శాతం పెరిగి రూ.13,718 కోట్లుగా నమోదైంది.

# ఈ ఎండాకాలం నైట్ టెంపరేచర్లు హైదరాబాద్‌లోనే ఎక్కువ.. ఎందుకు ఈ పరిస్థితి అంటే..



పగటి ఉష్ణోగ్రతలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అత్యధికంగా నమోదైతే.. రాత్రి టెంపరేచర్లు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా నమోదయ్యాయి. హైదరాబాద్ సిటీలోనే హయ్యెస్ట్ రికార్డ్ అయ్యింది. హైదరాబాద్ సిటీలోని వెస్ట్‌మారేడుపల్లిలో అత్యధికంగా 24 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, జోగుళాంబ గద్వాల, నారాయణపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

అదే సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మాత్రం నైట్ టెంపరేచర్లు 20 డిగ్రీలలోపే రికార్డ్?అవుతున్నాయి. అత్యల్పంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 17 డిగ్రీలు రికార్డయింది. ఆదిలాబాద్? జిల్లాలో 18.4 డిగ్రీలుగా నమోదైంది. కాగా, వచ్చే రెండు వారాల పాటు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా నమోదవుతాయని ఐఎండీ వార్నింగ్? ఇచ్చింది. తూర్పు తెలంగాణ జిల్లాల్లో 3 నుంచి 5 డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రత నమోదవుతుందని హెచ్చరించింది.

**వర్షాలు తక్కువే..**

రాష్ట్రంలో వర్షాకాలంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులే ఉండబోతున్నాయి. స్కైమెట్?తో పాటు తెలంగాణ వెదర్ మ్యాన్ మాన్‌సూన్ ఫోర్‌కాస్ట్‌లో ఈ విషయం వెల్లడైంది. ఎల్?నినో అత్యంత తీవ్రంగా ఉంటుందని, హిందూ మహాసముద్రంలోనూ అదే పరిస్థితి ఉండబోతున్నదని ఫోర్‌కాస్ట్‌లో పేర్కొన్నారు. సాధారణం లేదంటే అంతకన్నా తక్కువ వర్షపాతమే

ఈ సారి నమోదవుతాయని, 2018 నాటి పరిస్థితులే ఈ వర్షాకాలంలో ఉంటాయని తెలుస్తున్నది. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉండబోతున్నాయని తెలంగాణ వెదర్? మ్యాన్ హెచ్చరించారు.

# గ్యాస్ లేకుండానే మంట.. వంట గదిలోకి కొత్త టెక్నాలజీ.. ప్లాస్మా స్టవ్ ప్రత్యేకతలివే!



గ్యాస్ సిలిండర్ లేకుండా, కేవలం విద్యుత్‌తోనే ఎల్పీజీ స్టవ్ తరహాలో మంటను సృష్టించే సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. దీన్నే 'ప్లాస్మా ఎలక్ట్రిక్ స్టవ్'గా పిలుస్తున్నారు. పెరుగుతున్న గ్యాస్ ధరలు, పర్యావరణ హిత ఇంధనాల వైపు ప్రపంచం చూస్తున్న తరుణంలో ఈ ఆవిష్కరణ భారతీయ వంట గదుల రూపురేఖలను మార్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ టెక్నాలజీని ప్రత్యేకంగా ప్రస్తావించడం దీని ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

**ప్లాస్మా స్టవ్ ఎలా పనిచేస్తుంది?**

ఈ స్టవ్ 'ప్లాస్మా ఆర్క్ టెక్నాలజీ' అనే సూత్రంపై పనిచేస్తుంది. ఇది విద్యుత్‌ను ఉపయోగించి గాలిని అయాన్లుగా విడగొట్టి, ఎలాంటి ఇంధనం మండించకుండానే అత్యంత వేడి మంటను సృష్టిస్తుంది. ఈ మంట ఉష్ణోగ్రత దాదాపు 1200 నుంచి 1300 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. గ్యాస్ స్టవ్ ఆన్ చేసిన వెంటనే మంట వచ్చినట్లే, ఇది కూడా తక్షణమే వేడిని అందిస్తుంది.

**ఎల్పీజీ, ఇండక్షన్‌కు దీనికి తేడా ఏంటి?**

ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇండక్షన్ స్టవ్‌లకు, గ్యాస్ స్టవ్‌లకు ఇది పూర్తి భిన్నమైంది. ఇండక్షన్ స్టవ్‌పై కొన్ని ప్రత్యేకమైన పాత్రలను మాత్రమే వాడగలం. కానీ, ప్లాస్మా స్టవ్‌పై స్టీల్, అల్యూమినియం, ఇత్తడి, ఇనుము వంటి అన్ని రకాల పాత్రలను ఉపయోగించవచ్చు. ఎల్పీజీ స్టవ్‌లో లాగే మంట కంటికి కనిపిస్తూ, నాబ్ ద్వారా మంట తీవ్రతను నియంత్రించే సౌలభ్యం ఉండటం దీని ప్రత్యేకత. రోటీలు, తాలింపులు, వేపుళ్లు వంటి భారతీయ వంటకాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది.

**ముఖ్యమైన ఫీచర్లు.. ధర ఇలా..!**

ఈ స్టవ్ 80 నుంచి 90 శాతం అధిక సామర్థ్యంతో పనిచేస్తుంది. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. గ్యాస్ లీకేజీ భయం, పొగ, మసి వంటి సమస్యలు ఉండవు. ఓవర్‌హీట్ ప్రొటెక్షన్, ఆటో షట్-ఆఫ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం సింగిల్, డబుల్ బర్నర్ ఆప్షన్లలో అందుబాటులో ఉన్న ఈ స్టవ్ ధర సుమారు రూ. 35,000గా ఉంది.

**భారత్‌కు ఎలా ఉపయోగపడుతుంది?**


'పీఎం సూర్య ఘర్ యోజన' వంటి పథకాలతో కేంద్రం సౌర విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఈ స్టవ్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుంటే, వంటకు అయ్యే ఖర్చు దాదాపు సున్నాకు చేరుకోవచ్చు. ఇది ఎల్పీజీ సిలిండర్లపై ఆధారపడటాన్ని తగ్గించి, కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది. అయితే, దీని అధిక ప్రారంభ ధర, నిరంతర విద్యుత్ సరఫరాపై ఆధారపడటం వంటివి ప్రస్తుతానికి సవాళ్లుగా ఉన్నాయి. భవిష్యత్తులో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, ధరలు తగ్గితే మాత్రం ఇది ప్రతి వంటింట్లో విప్లవాత్మక మార్పు తీసుకురావడం ఖాయం.

## హైదరాబాద్లో ఆడి ఎస్‌క్యూ8 మోడల్..ధర ఎంతంటే.?



లగ్జరీ కార్ల కంపెనీ ఆడి తన సరికొత్త ఎస్‌క్యూ8 మోడల్‌ను హైదరాబాద్ సెంట్రల్? షోరూంలో శనివారం విడుదల చేసిం ది. దీని ధర రూ.1.78 కోట్లు. ఈ కారులో 4.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ అమర్చారు. ఇది 4.1 సెకన్ల లోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఎస్‌క్యూ8 గరిష్ట వేగం గంటకు 250 కిలోమీటర్లు. ఆల్ వీల్ డ్రైవ్, యాంబియంట్ లైటింగ్, 8 ఎయిర్ బ్యాగులు వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.

# అమెరికాలో వెంటాడిన మృత్యువు.. గుంటూరు విద్యార్థిని దుర్మరణం




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గుంటూరు జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళి తల్లిదండ్రులకు అండగా నిలవాలనుకున్న ఒక యువ విద్యార్థిని నవ్య నెలకుడిటీ (23) విధి వంచనతో అకాల మరణం చెందారు. గుంటూరు జిల్లాకు చెందిన నవ్య తన కలను సాకారం చేసుకునే క్రమంలో ప్రాణాలు కోల్పోవడం ఆమె కుటుంబ సభ్యులతో పాటు ప్రవాస భారతీయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.నవ్య నెలకుడిటీ అమెరికాలో మాస్టర్స్ చదువుకుంటూనే తన భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారు. ఇటీవల మిచిగాన్ రాష్ట్రంలో ఒక కంపెనీలో ఇంటర్న్‌షిప్ ఇంటర్వ్యూకు హాజరై , తిరిగి వస్తున్న సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ రోడ్డు ప్రమాదం అత్యంత భయంకరంగా జరగడంతో నవ్య తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం జరిగిన వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం పిట్స్‌బర్గ్‌లోని యూపీఎంసీ ప్రెస్బిటేరియన్ హాస్పిటల్ కు తరలించారు. ఆమె ప్రాణాలను కాపాడేందుకు వైద్య బృందం శతవిధాలా ప్రయత్నించింది. మూడు ప్రధాన శస్త్రచికిత్సలు నిర్వహించినప్పటికీ అంతర్గత అవయవాలకు తగిలిన గాయాలు తీవ్రంగా ఉండటంతో పరిస్థితి విషమించింది. దాదాపు మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన నవ్య ఏప్రిల్ 9న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

### సామాన్య రైతు బిడ్డ ఆశయాలు

నవ్య నేపథ్యం ఎంతో స్ఫూర్తిదాయకం, అదే సమయంలో అత్యంత బాధాకరం. ఆమె ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన కుమార్తెను గొప్ప విద్యావంతురాలిని చేయాలని అమెరికాలో ఉన్నత చదువులు చదివించాలని ఆమె తల్లిదండ్రులు తమ ఆర్థిక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా కష్టపడ్డారు. అప్పులు చేసి మరీ ఆమెను విదేశాలకు పంపారు.

నవ్య కూడా తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి అక్కడ చదువుతో పాటు పార్ట్ టైమ్ పనులు చేస్తూ తన ఖర్చులను తానే భరించుకునేవారు. త్వరలోనే మంచి ఉద్యోగంలో స్థిరపడి, తన కుటుంబానికి ఉన్న ఆర్థిక ఇబ్బందులను తొలగించి, తల్లిదండ్రులను సుఖపెట్టాలని ఆమె నిరంతరం కలలు కనేవారు. కానీ ఆ కలలన్నీ ఈ ప్రమాదంతో చెల్లాచెదురయ్యాయి.

### ఆదుకుంటున్న ప్రవాస భారతీయులు

నవ్య అకాల మరణంతో ఆమె కుటుంబం పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. అప్పులు చేసి పంపిన బిడ్డ శవమై తిరిగి వస్తుందన్న వార్తను వారు తట్టుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో ఆమె మృతదేహాన్ని భారతదేశానికి తరలించడానికి.. అంత్యక్రియలకు అయ్యే ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు దాతల సాయం కోరారు. నవ్య అత్త శిరీష నెలకుడిటీ ఆధ్వర్యంలో గోఫండ్ మీ వేదికగా నిధుల సేకరణ ప్రారంభించారు. ఈ వార్త తెలిసిన వెంటనే అమెరికాలోని తెలుగు సంఘాలు, తోటి విద్యార్థులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు పెద్ద ఎత్తున స్పందించారు. ఇప్పటివరకు దాదాపు 37 వేల డాలర్లకు పైగా విరాళాలు సేకరించబడ్డాయి. ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.

### ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల భద్రత

ఇటీవలి కాలంలో అమెరికాలో భారతీయ విద్యార్థులు వరుసగా ప్రమాదాల బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు లేదా ఇతర కారణాలతో యువత ప్రాణాలు కోల్పోవడం ఆయా కుటుంబాలకు తీరని లోటును మిగిలిస్తోంది. నవ్య మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు.. విదేశాల్లో విద్యార్థుల భద్రత, ప్రయాణాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరోసారి చర్చను రేకెత్తిస్తోంది. ఒక సాధారణ రైతు బిడ్డగా ఎన్నో ఆశలతో విమానం ఎక్కిన నవ్య, ఇలా నిర్జీవంగా తిరిగి రావడం గుంటూరు జిల్లా ప్రజలను కన్నీటి పర్యంతం చేస్తోంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి ఈ కష్టకాలంలో మనోధైర్యం కలగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.

# తిక్క ట్రంప్.. స్వాభిమాన ఇరాన్.. కక్కుర్తి పాక్.. అందుకే భారత్ దూరం



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ రాజకీయ యవనికపై ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. అగ్రరాజ్యం అమెరికా నుంచి దక్షిణాసియా వరకు మారుతున్న సమీకరణలు ప్రపంచ దేశాలను ఆలోచనలో పడేస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు, ప్రస్తుత రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న డొనాల్డ్ ట్రంప్ మాటలు.. ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు.. ఈ క్రమంలో పాకిస్థాన్ చేస్తున్న శాంతి ప్రయత్నాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

### ట్రంప్ వైఖరిపై సందిగ్ధత

ఒకప్పుడు "అమెరికా ఫస్ట్" అంటూ కఠిన నిర్ణయాలతో ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు మధ్యవర్తిత్వం గురించి మాట్లాడుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయన మాటల్లో గతంలో ఉన్నంత స్పష్టత లేదని.. ఒక రకమైన అనిశ్చితి కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న తీరు అర్థం కాకుండా ఉంది. ఆయన వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి తప్ప, సమస్య పరిష్కారానికి మార్గం చూపడం లేదు.

### ఇరాన్ మొండితనం కాదు.. ఆత్మగౌరవం!

ఇరాన్ చరిత్రను గమనిస్తే ఆ దేశం విదేశీ ఒత్తిళ్లకు తలవొగ్గే రకం కాదని స్పష్టమవుతోంది. "దేశ గౌరవం ముందు మరేదీ ముఖ్యం కాదు" అనే ప్రాథమిక సిద్ధాంతంతో ఇరాన్ ముందుకు సాగుతోంది. అమెరికా విధిస్తున్న ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ ఒత్తిళ్లు ఎన్ని ఉన్నా సరే ట్రంప్ లాంటి నాయకుడి ముందు తల వంచడం కంటే పోరాడటమే మిన్న అని ఇరాన్ భావిస్తోంది. ఈ సున్నితమైన అంశాన్ని భారత్ ఎప్పుడో గుర్తించింది. ఇరాన్‌తో చర్చలు జరపడం లేదా వారిని ఒప్పించడం అంత తేలికైన పని కాదని ఢిల్లీకి ముందే తెలుసు.

### పాకిస్థాన్ 'శాంతి దూత' అవతారం.. విశ్వసనీయత ఎంత?

ఇదే సమయంలో పాకిస్థాన్ తాను మధ్యవర్తిత్వం వహిస్తానంటూ ముందుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సొంత దేశంలోనే తీవ్ర ఆర్థిక సంక్షోభం, అంతర్గత రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ ప్రపంచ స్థాయి సమస్యను పరిష్కరిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అంతర్జాతీయ సమాజం భావిస్తోంది. అప్పుల కోసం ప్రపంచ దేశాల ముందు చెయ్యి చాస్తున్న దేశం.. మరో దేశానికి దౌత్యపరమైన దిశానిర్దేశం ఎలా చేయగలదన్నది ప్రశ్న. ఉగ్రవాద అంశాల్లో పాకిస్థాన్ గత చరిత్రను చూసిన ఏ దేశం కూడా దాని మాటలను నమ్మే పరిస్థితిలో లేదు. ఒకవేళ ఈ ప్రయత్నాలు విఫలమైతే ఇప్పటికే పాతాళంలో ఉన్న పాకిస్థాన్ అంతర్జాతీయ పరపతి మరింత దిగజారే అవకాశం ఉంది.

### భారత్ వ్యూహాత్మక అడుగులు

ప్రపంచమంతా హడావిడి చేస్తున్నా, భారతదేశం మాత్రం అత్యంత సమతుల్యమైన వైఖరిని ప్రదర్శిస్తోంది. అనవసరమైన ప్రకటనలు చేయకుండా పరిస్థితిని నిశితంగా గమనిస్తూ తన ప్రయోజనాలను కాపాడుకుంటోంది. "అంతర్జాతీయ సంబంధాల్లో ఎప్పుడు మాట్లాడాలి అన్నదాని కంటే, ఎప్పుడు మౌనంగా ఉండాలి అనేది ముఖ్యం."

ఈ సూత్రాన్ని భారత్ అద్భుతంగా అమలు చేస్తోంది. ఇరాన్‌తో చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూనే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దెబ్బతినకుండా చూసుకోవడంలో భారత్ సఫలమవుతోంది. ఎటువంటి ఆర్భాటం లేకుండా తన స్థానాన్ని అంతర్జాతీయ స్థాయిలో బలంగా నిలుపుకుంటోంది.

మొత్తంగా చూస్తే ట్రంప్ మాటల్లోని అస్పష్టత, పాకిస్థాన్ చేస్తున్న అతి ప్రయత్నాలు ఈ సంక్షోభాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. శాంతి కోసం చేసే ప్రయత్నాలు ఎప్పుడూ విశ్వసనీయతతో కూడి ఉండాలి. ఆ విశ్వసనీయత లేని పక్షంలో అవి కేవలం అంతర్జాతీయ వేదికపై హాస్యాస్పదమైన ప్రహసనాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రస్తుత తరుణంలో ప్రపంచానికి కావాల్సింది ఆర్భాటపు మధ్యవర్తిత్వాలు కాదు.. వాస్తవికమైన పరిష్కార మార్గాలు.

# 'జెమిలి'ని తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్.. అంతర్మథనంలో సీనియర్ నాయకులు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' (జమిలి) నియోజకవర్గాల పున విభజన.. ఈ రెండూ భారత రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసే అంశాలు. మోదీ సర్కార్ ఈ విషయంలో స్పీడ్ పెంచడంతో, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఇప్పుడు తీవ్రమైన అంతర్మథనంలో పడింది. ఒకవైపు దేశ ప్రయోజనాలు, మరోవైపు ప్రాంతీయ ఆకాంక్షలు.. ఈ రెండింటి మధ్య సమతుల్యత దెబ్బతింటుందేమో అన్న భయం కాంగ్రెస్ నేతల్లో కనిపిస్తోంది.

### జమిలికి జై కొట్టాలా?..

దేశంలో ఎన్నికల నగారా ఒకేసారి మోగాలా..? పార్లమెంటు సీట్ల సంఖ్య పెరగాలా..? ఈ రెండు ప్రశ్నలకు సమాధానం వెతికేందుకు కేంద్ర ప్రభుత్వం 16వ తేదీ నుంచి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసింది. ప్రధాని మోదీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ బిల్లులు ఇప్పుడు కాంగ్రెస్‌కు పెద్ద పరీక్షగా మారాయి. మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందనే ఆందోళన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

### ఉత్తరాది వర్సెస్ దక్షిణాది

నియోజకవర్గాల పెంపు అనేది జనాభా ప్రాతిపదికన జరిగితే, అది దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారుతుందనేది కాంగ్రెస్ ప్రధాన వాదన. దశాబ్దాలుగా జనాభా నియంత్రణ పాటించి అభివృద్ధి పథంలో నడుస్తున్న దక్షిణాది రాష్ట్రాల కంటే, జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకే ఎక్కువ ఎంపీ సీట్లు దక్కుతాయి. దీనివల్ల దేశ రాజకీయాల్లో దక్షిణాది ప్రాబల్యం తగ్గిపోతుందని, కేవలం ఉత్తరాది ఓట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడే ప్రమాదం ఉందని ఏఐసీసీ సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు.

### జమిలి ఎన్నికలు

జమిలి ఎన్నికల వల్ల ఖర్చు తగ్గుతుందని ప్రభుత్వం చెబుతున్నా.., దీని వెనుక బీజేపీ రాజకీయ వ్యూహం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. జాతీయ అంశాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ప్రాంతీయ పార్టీలు, స్థానిక సమస్యలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. 40 ఏళ్లుగా విడివిడిగా సాగుతున్న ప్రక్రియను ఒక్కసారిగా మార్చడం వల్ల సమాఖ్య వ్యవస్థ దెబ్బతింటుందని కాంగ్రెస్ ఆందోళనలో ఉంది.

### పార్లమెంటు బలం

ప్రస్తుత పరిస్థితుల్లో లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ బీజేపీకి ఇతర పార్టీల మద్దతు పెరిగింది. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ, బీజేడీ వంటి పార్టీల స్టాండ్ ఈ బిల్లుల ఆమోదానికి కీలకం కానుంది. ఒకవేళ మెజారిటీ పార్టీలు మద్దతిస్తే, కాంగ్రెస్ వ్యతిరేకించినా ఈ బిల్లులు చట్టాలుగా మారడం కేవలం లాంఛనమే అవుతుంది. అందుకే కాంగ్రెస్ ఇప్పుడు తన మిత్రపక్షాలతో కలిసి గట్టిగా పోరాడాలని ప్లాన్ చేస్తోంది.

### చర్చా పర్వం తప్పదా?

కేవలం ఓటింగ్ మాత్రమే కాకుండా, ఈ అంశాలపై ఉభయ సభల్లో సుదీర్ఘ చర్చ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. రాష్ట్రాల హక్కులు, భవిష్యత్తులో వచ్చే పరిణామాలను ప్రజలకు వివరించాలని భావిస్తోంది. జనాభా ప్రాతిపదికన కాకుండా వేరే ఏదైనా శాస్త్రీయ పద్ధతిలో నియోజకవర్గాల విభజన జరగాలని కాంగ్రెస్ తన వాదనను వినిపించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం వేస్తున్న ఈ అడుగులు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో భారీ మార్పునకు నాంది పలుకుతాయి. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల మిగిలే నిధులను అభివృద్ధికి వాడుకోవచ్చునేది ఒక వాదన అయితే.. ప్రజాస్వామ్య వైవిధ్యం దెబ్బతింటుందనేది మరో వాదన. కాంగ్రెస్ తీసుకునే నిర్ణయం కేవలం ఆ పార్టీ భవిష్యత్తునే కాదు, దేశ రాజకీయ గమనాన్ని కూడా శాసిస్తుంది.

## పాపం పాకిస్థాన్.. మరింత సంక్షోభంలో చిక్కుకుపోతుందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్నట్లుగా తయారైంది. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు.. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవ్వడంతో అత్యంత నష్టపోయే దేశం ఏదైనా ఉందంటే అది పాకిస్థానే అని చెప్పాలి. విశ్లేషకులు హెచ్చరిస్తున్నట్లుగా పాక్ ప్రాణసంకటంలో పడటానికి గల ప్రధాన కారణాల గురించి తెలుసుకుంటే..

### పాక్ కొంప మునిగినట్లేనా?

అసలే అదొక రోగ్ నేషన్.. శాంతిని కాపాడడం వారికి చాతకాని పని అమెరికా, ఇరాన్ అక్కడ శాంతి చర్చలు అన్నప్పుడే దేశం మొత్తం సందేహించింది. అనుకున్నది అనుకున్నట్లుగానే జరిగింది. అమెరికా-ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఫలితం ఇవ్వకుండానే ముగిశాయి. ఇది కేవలం ఆ రెండు దేశాల సమస్య మాత్రమే కాదు.., మధ్యలో ఉన్న పాకిస్థాన్‌కు ఒక పెద్ద తలనొప్పిగా మారింది. అడకత్తెరలో పోకచెక్కగా మారింది పాక్ పరిస్థితి. పశ్చిమ సరిహద్దులో ఇరాన్, ఉత్తర సరిహద్దులో ఆఫ్ఘనిస్తాన్‌తో ఇప్పటికే ఉద్రిక్తతలు ఉన్న తరుణంలో.. ఈ వైఫల్యం పాక్‌ను రణక్షేత్రం వైపు నెట్టేస్తోంది. విశ్లేషకులు చెబుతున్నట్లుగా పాక్ ప్రధానంగా మూడు సవాళు ఎదుర్కోబోతోందట..

### అమెరికా ఎయిర్‌బేస్‌ల డిమాండ్

అమెరికా తన దాడులను తీవ్రం చేయాలనుకుంటే పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను వాడేందుకు అనుమతి అడిగే అవకాశం ఉంది. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఎదురయ్యాయి. ఒకవేళ పాక్ అనుమతిస్తే.. ఇరాన్ తన క్షిపణులను నేరుగా పాకిస్థాన్ వైపు మళ్లిస్తుంది. ఒకవేళ అనుమతి నిరాకరిస్తే.. అమెరికా ఇచ్చే ఆర్థిక సాయం, ఐఎంఎఫ్ రుణాలు ఆగిపోయి పాక్ ఆర్థికంగా కుప్పకూలిపోతుంది.

### సౌదీ ఒప్పందంతో 'యుద్ధం' తప్పదా?

సౌదీ అరేబియాతో పాకిస్థాన్‌కు బలమైన రక్షణ ఒప్పందాలు ఉన్నాయి. ఒకవేళ ఇరాన్-సౌదీ మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడితే, ఒప్పందం ప్రకారం పాక్ తన సైన్యాన్ని పంపాల్సి ఉంటుంది. ఇది జరిగితే ఇరాన్ లాంటి శక్తివంతమైన పొరుగు దేశాన్ని శాశ్వతంగా శత్రువుగా మార్చుకోవాల్సి వస్తుంది. పక్కనే ఉన్న ఇరాన్‌ను ఎదిరించడం పాక్ భద్రతకు ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

### మూడు వైపులా ముప్పు!

పాకిస్థాన్‌కు ఇది అత్యంత క్లిష్ట సమయం. అటు ఇండియా సరిహద్దు, ఇటు ఆఫ్ఘన్ సరిహద్దు ఇప్పటికే అస్థిరంగా ఉన్నాయి. ఇప్పుడు ఇరాన్ సరిహద్దు కూడా రగిలిపోతే, దేశం మొత్తం ఒక రక్షణ కవచం లేని కోటలా మారిపోతుంది. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్లు కూడా పాక్‌కు వ్యతిరేకంగా మారుతున్న తరుణంలో, ఇరాన్ కూడా తోడైతే పాక్ సైన్యం దేనిని తట్టుకోగలదు అనేది పెద్ద ప్రశ్న. ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ 'న్యూట్రల్' గా ఉండాలని కోరుకుంటున్నప్పటికీ, అగ్రరాజ్యాల ఒత్తిడి మధ్య అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఇరాన్ వేస్తున్న 10 షరతులకు అమెరికా అంగీకరించకపోవడం, ట్రంప్ హెచ్చరికలు అన్నీ కలిసి పాకిస్థాన్‌ను ఊబిలోకి లాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే, చర్చల వైఫల్యం పాక్ పతనాన్ని వేగవంతం చేసేలా కనిపిస్తోంది.

## 2025లో ఆన్ లైన్ రిటైల్ మార్కెట్.. .అక్షరాల రూ.6 లక్షల కోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలో మరే దేశంలో లేనంత అత్యధిక జనాభా మన సొంతం. అందుకు తగ్గట్లే భారీ మార్కెట్ మనది మాత్రమే. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లే ఎన్నో అవసరాల్ని తీర్చే వేదికలు ఉన్నాయి. అయితే.. దేశీయంగా ఆన్ లైన్ రిటైల్ మార్కెట్ అంతకంతకూ ముందుకెళుతోంది. ఎంతలా అంటే 2025లో ఏకంగా రూ.6 లక్షల కోట్ల మార్కెట్ ను క్రియేట్ చేసింది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరుగుతుందని చెప్పాలి. తాజాగా బెయిన్ అండ్ కంపెనీ.. ఫ్లిప్ కార్ట్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి.విలువపరంగా గత ఏడాదిలో 19-21 శాతం వృద్ధిని నమోదు చేయటం ద్వారా ప్రపంచంలోనే మొదటిదిగా భారత్ నిలిచింది. క్విక్ కామర్స్ లో ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా మారటం గమనార్హం. చైనాతో సహా ప్రపంచంలోని చాలా మార్కెట్లలో నమోదైన వృద్ధి రేటుకు మించి భారత్ లో నమోదైనట్లుగా తాజా అధ్యయనం వెల్లడించింది. ఆన్ లైన్ షాపింగ్.. అందుకోసం చేసే ఖర్చు పెరుగుతోంది. 2030 నాటికి భారత ఈ రిటైల్ మార్కెట్ 170-180 బిలియన్ డాలర్లు (రూ.15.8వేల లక్షల కోట్లు - రూ.16.7 వేల లక్షల కోట్లు) చేరవచ్చున్న విషయాన్ని తాజా రిపోర్టు స్పష్టం చేసింది.గడిచిన రెండేళ్లుగా

క్విక్ కామర్స్ విభాగం రెట్టింపు వృద్ధిని నమోదు చేసింది. 2025లో ఈ సెగ్మెంట్ లో జీఎంవీ 10-11 బిలియన్ డాలర్లకు చేరగా.. రాబోయే రోజుల్లో 65-70 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది. అదనంగా నమోదయయే ఈ రిటైల్ జీఎంవీలో దీని వాటా 45-50 శాతానికి చేరొచ్చు. మొత్తం ఆన్ లైన్ షాపింగ్ లో సంప్రదాయ ఈ-రిటైల్ విభాగం వాటా 60-65శాతంగా ఉండొచ్చు. వచ్చే ఐదేళ్లలో క్విక్ ఈ కామర్స్ వినియోగంలో అదనంగా వెచ్చించే ప్రతి 8 డాలర్లలో భారత్ వాటా ఒక డాలర్ ఉంటుందని చెబుతున్నారు.గడిచిన ఐదేళ్లలో భారత్ లో ఆన్ లైన్ షాపింగ్ మార్కెట్ డబుల్ అయ్యింది. షాపింగ్ చేసే వారి సంఖ్య 2025లో రెట్టింపుగా మారి 29-30 కోట్లకు చేరింది. ఇందులో జెన్ జీలు కీలకంగా మారారు. ఈ రిటైల్ షాపర్స్ లో వీరి వాటా ఏకంగా 45?-50 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. 2025లో అదనంగా వచ్చిన ఈ రిటైల్ ఆర్డర్లలో 50శాతం ఈ వర్గం నుంచి వచ్చిందేనని చెబుతున్నారు.క్విక్ ఈ కామర్స్ పరిశ్రమగా పెద్ద ఎత్తున ఎదుగుతున్నప్పటికీ భారత్ లో మత్రం ఇప్పటికి ఈ రిటైల్ విస్తరణ చాలా తక్కువగా ఉంది. మన జీడీపీలో దీని వాటా 1.6 శాతమే. అదే చైనాలో 13-14 శాతం ఉండగా.. ఇండోనేషియాలో 4-4.5 శాతం ఉంది. మన దగ్గర ఇంటర్నెట్ యూజర్లలో 30 శాతమే ఆన్ లైన్ షాపింగ్ చేస్తున్నారు. అదే చైనాలో 92 శాతం.. అమెరికాలో 74 శాతంగా ఉంది. ఏమైనా.. రానున్న రోజుల్లో క్విక్ ఈ కామర్స్ కు ఫ్యూచర్ భారీగా ఉందన్న విషయాన్ని తాజా అధ్యయనం స్పష్టం చేస్తుందని చెప్పాలి.

## దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం – చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## బాదం పప్పులు..
## ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?



మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్స్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

## ఫ్రిజ్‌లో పెట్టిన పుచ్చకాయ తింటే..

వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు మనందరికీ గుర్తొచ్చే మొదటి పండు పుచ్చకాయ. సుమారు 92శాతం నీటి శాతాన్ని కలిగి ఉండే ఈ పండు, శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందించడమే కాకుండా రుచిలోనూ అద్భుతంగా ఉంటుంది. అయితే చాలామంది పుచ్చకాయను ఫ్రిజ్‌లో ఉంచి తీసిన వెంటనే చల్లచల్లగా తినడానికి ఇష్టపడతారు. కానీ ఇలా చేయడం ఆరోగ్యానికి మంచిదేనా? దీనిపై సీనియర్ డైటీషియన్ గీతికా చోప్రా కొన్ని కీలక హెచ్చరికలు జారీ చేశారు. జీర్ణక్రియ మందగించడం: అతి చల్లని పదార్థం కడుపులోకి వెళ్ళినప్పుడు, శరీరం తన సాధారణ ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి అదనంగా శ్రమించాల్సి వస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఫలితంగా కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా పొట్ట బరువుగా అనిపించడం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మేలు. గొంతు సమస్యలు: ఫ్రిజ్‌లో పెట్టిన చల్లటి పుచ్చకాయ నేరుగా గొంతులోని సున్నితమైన పొరలపై ప్రభావం చూపుతుంది. వీటిని తినడం వల్ల గొంతు నొప్పి, దగ్గు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏసీ గదుల్లో ఎక్కువ సేపు గడిపేవారు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీనివల్ల త్వరగా ప్రభావితమవుతారు. నిల్వ చేయడంలో పొరపాట్లు వద్దు: చాలామంది పుచ్చకాయను ముక్కలుగా కోసి ఎక్కువ కాలం ఫ్రిజ్‌లో ఉంచుతారు. ఇలా చేయడం వల్ల పండులోని విటమిన్ సి వంటి కీలక పోషకాలు తగ్గిపోవడమే కాకుండా బ్యాక్టీరియా వృద్ధి చెందే ప్రమాదం ఉందని గీతికా చోప్రా హెచ్చరించారు. పుచ్చకాయలోని పోషక విలువలెన్నో: పుచ్చకాయ కేవలం నీటి శాతం కోసమే కాదు, ఇందులోని పోషకాల వల్ల కూడా విశేషమైనది. విటమిన్ సి, ఎ, బి6 పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీనికి ఎరుపు రంగునిచ్చే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. పుచ్చకాయ వేసవికి వరమే, కానీ దానిని తినే పద్ధతి సరిగ్గా లేకపోతే అది శాపంగా మారవచ్చు. పుచ్చకాయను గది ఉష్ణోగ్రత వద్ద లేదా కొద్దిపాటి చల్లదనంతో ఉన్నప్పుడు తినడం అత్యంత ఉత్తమం. పండును కోసిన వెంటనే తాజాగా ఉన్నప్పుడే తింటే పూర్తి పోషకాలు అందుతాయి.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?



వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఒఖూఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన

పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు. మెదడు

పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి. శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది. సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి. డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# ఇంటి పెరట్లో ఈ చిన్న మొక్క ఉంటే..



ప్రకృతి మనకు ఎన్నో ఉపయోగకరమైన పండ్లు, ఆకుకూరలు ఇస్తుంది. కానీ ప్రకృతి మన నుండి ప్రతిఫలంగా ఏమీ అడగదు. కొన్ని మొక్కలు, చెట్లు కూడా మనకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇంట్లో పుదీనా మొక్కలు పెంచుకుంటే దానివల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు అందుతాయి. పుదీనాలో ఔషధ గుణాలు దండిగా ఉన్నాయి. ప్రకృతి మనకు ఎన్నో ఉపయోగకరమైన పండ్లు, ఆకుకూరలు ఇస్తుంది. కానీ ప్రకృతి మన నుండి ప్రతిఫలంగా ఏమీ అడగదు. కొన్ని మొక్కలు, చెట్లు కూడా మనకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇంట్లో పుదీనా మొక్కలు పెంచుకుంటే దానివల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు అందుతాయి.

పుదీనాలో ఔషధ గుణాలు దండిగా ఉన్నాయి. దీని ఆకులు కూరల్లో వేస్తే ఘుమ ఘుమలే కాదు ఆరోగ్యానికి కూడా ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. అంతేనా పుదీనా ఆకులతో డీటాక్స్ వాటర్ కూడా తయారు చేసుకోవచ్చు. శరీరంలో ఆహార వ్యర్థాలు, మందుల తాలూకు రసాయనాలు టాక్సిన్లుగా ఉండిపోతాయి. అప్పుడప్పుడూ అయినా శరీరానికి డీటాక్సిఫికేషన్ అవసరం. అందుకోసం పుదీనా నీళ్లు చక్కగా పనిచేస్తాయి. ఓ గాజు సీసాలో కొన్ని పుదీనా ఆకులు, చక్రాల్లా తరిగిన నిమ్మకాయ ముక్కలూ వేసి నీళ్లు పోయండి. గంట తరువాత ఆ నీటిని కొద్దికొద్దిగా తాగి చూడండి. అలసట ఎగిరిపోతుంది. శరీరం తేలికపడుతుంది. పుదీనా ఆకులకు ఆయుర్వేద ప్రాముఖ్యత ఉంది. పుదీనా ఆకులను తినడం వల్ల శరీరంలో అనేక సానుకూల, మంచి మార్పులు వస్తాయని చెబుతారు. ఈ మార్పులలో మొదటిది జీర్ణక్రియను మెరుగుపరచడం. పుదీనా ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే పరగడుపున పుదీనా నీళ్ళు తాగడం వల్ల రోజంతా శక్తివంతంగా ఉంటారు. పుదీనా ఆకులు శరీరంలో నీరు నష్టపోకుండా చేస్తాయి. శరీరం డీహైడ్రేట్ అవ్వదు. పుదీనా నీళ్లు తాగితే రోజంతా తాజాగా ఉంటాం. శరీరం అలసిపోదు. పుదీనా నీళ్లు తాగడం వల్ల తలనొప్పి కూడా తగ్గుతుంది. ఇది అలసటను కూడా తగ్గిస్తుంది. పుదీనాలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పుదీనా నీళ్ళు తాగడం వల్ల వేసవిలో చెమట దుర్వాసన రాకుండా ఉంటుంది.

# చెలరేగిన గిల్, బట్లర్.. లక్నోపై గుజరాత్ ఘన విజయం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా ఏకనా స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన కీలక పోరులో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 165 పరుగుల టార్గెట్ కోసం బరిలోకి దిగిన గుజరాత్ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, జోష్ బటర్లు హాఫ్ సెంచరీలతో చెలరేగిపోవడంతో సునాయసంగా గెలిచింది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో బ్యాటర్లు గుజరాత్ టైటాన్స్ బౌలర్ల ధాటికి చేతులెత్తేశారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు మాత్రమే చేసింది. లక్నో జట్టులో ఐడెన్ మార్క్రమ్ (30) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిగతా బ్యాటర్లు నికోలస్ పూరన్ (19), రిషబ్ పంత్ (18), అబ్దుల్ సమద్ (18), ముకుల్ చౌదరీ(18), జార్జ్ లిండే (16), మహమ్మద్ షమీ(12), మిచెల్ మార్ష్ (11) 20 పరుగుల కంటే తక్కువగా చేయగా, ఆయూష్ బదోనీ మరోసారి ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 9 పరుగులు మాత్రమే చేసిన పెవిలియన్ కి చేరుకున్నాడు.

అనంతరం 165 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్స్ జట్టుకి మంచి శుభారంభం లభించింది. ఓపెనర్స్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ మధ్య నెలకొన్న 45 పరుగుల భాగస్వామ్యాన్ని దిగ్వేశ్ సింగ్ రాఠీ విడదీశాడు. సాయి సుదర్శన్ (15)ని తక్కువ పరుగులకే పెవిలియన్ కి పంపించాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన జోష్ బట్లర్ తో కలిసి ఇన్నింగ్స్ ని ముందుకు నడిపించిన శుభ్‌మన్ గిల్ (40 బంతుల్లో 6 ఫోర్లు ఒక సిక్సుతో 56 పరుగులు ) హాఫ్ సెంచరీ చేసిన తర్వాత 129 పరుగుల వద్ద ప్రిన్స్ యాదవ్ బౌలింగ్ లో వికెట్ కీపర్ రిషభ్ పంత్ కి క్యాచ్ ఇచ్చి

మైదానం వీడాడు. మరో బ్యాటర్ జోష్ బట్లర్ ( 37 బంతుల్లో 11 ఫోర్లతో 60 పరుగులు) కూడా అర్థ శతకం కొట్టిన తర్వాత మహమ్మద్ షమీ బౌలింగ్ లో భారీ షాట్ ఆడే క్రమంలో బౌండరీ లైన్ వద్ద ఐడెన్ మార్క్రమ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కి చేరుకున్నాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రాహుల్ తెవాటియా (9), వాషింగ్టన్ సుందర్ (11 బంతుల్లో 2 ఫోర్లు ఒక సిక్సుతో 20 పరుగులు ) మ్యాచ్ ని ఫినిష్ చేశారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో దిగ్వేశ్ రాఠీ, మహమ్మద్ షమీ, ప్రిన్స్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

# ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య హై-వోల్టేజ్ పోరు.. ఈ మ్యాచ్‌లో ఆ జట్టుదే పైచేయి!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య పోరు చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఈ మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతుంది. ముంబై జట్టు తమ సొంత మైదానంలో ఆడటం వల్ల వారు కొంత పైచేయి సాధించే అవకాశం ఉంది. ఎంఐ జట్టులో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య లాంటి ఆటగాళ్లు జట్టుకు బలంగా నిలుస్తున్నారు. మరోవైపు బెంగళూరు జట్టులో విరాట్ కోహ్లీ ప్రధానంగా నిలుస్తాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య, కృనాల్ పాండ్య మధ్య పోరు ప్రత్యేక ఆకర్షణగా ఉండనుంది.





**ఈరోజు విజేత ఎవరంటే?:**

వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు స్వర్గధామం. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంటుంది. హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్, గత రికార్డుల (వాంఖడేలో చివరి 7 మ్యాచ్‌ల్లో ముంబై 6 గెలిచింది) దృష్ట్యా ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు, వాంఖడేలో విరాట్ కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 22 మ్యాచ్‌ల్లో 55 సగటుతో 838 పరుగులు సాధించాడు.

**ప్లేయింగ్ XI:**

**ముంబై ఇండియన్స్:** రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా.

**ఆర్సీబీ:** విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, జోష్ హేజిల్‌వుడ్.

# చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ కి బ్యాడ్ న్యూస్.. ఐపీఎల్ మొత్తానికి ఎంఎస్ ధోనీ దూరం?



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ మొదలై రెండు వారాలు గడిచినా, ఆ జట్టు మాజీ కెప్టెన్ ధోనీ ఇంకా మైదానంలోకి అడుగు పెట్టలేదు. శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌పై చెన్నై సీజన్ తొలి విజయాన్ని నమోదు చేసినప్పటికీ, అతడు లేని లోటు స్పష్టంగా మైదానంలో కనిపించింది. అయితే ధోనీ ఫిట్‌నెస్ సాధిస్తే, కేకేఆర్‌పై ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ అతను రాకపోతే, సంజూ శాంసన్ మరోసారి చెన్నై జట్టుకి కీలకం కానున్నాడు.

**ఫిట్‌నెస్ సమస్యే కారణమా?:**

ఎంఎస్ ధోనీ ప్రస్తుతం కాళ్ళు పిక్కలు నొప్పులతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది జులై 7వ తేదీన 45వ పడిలోకి అడుగు పెట్టనున్న ధోనీ ఫిట్‌నెస్‌పై మాజీ ప్లేయర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ మాట్లాడుతూ.. ఎంఎస్ కేకేఆర్‌తో మ్యాచ్‌కు వస్తాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.. అతను బ్యాటింగ్ ప్రాక్టీస్ అయితే మొదలుపెట్టాడు కానీ, ఎప్పుడు పునరాగమనం చేస్తాడనేది జట్టు మేనేజ్‌మెంట్‌కు కూడా సరిగ్గా తెలియదని పేర్కొన్నాడు.. జట్టు దృష్టి మళ్ళకూడదనే ధోనీ మైదానానికి రావడం లేదని తన యూట్యూబ్ ఛానెల్‌లో తెలిపాడు.

**సంజూ శాంసన్ మెరుపులు:**

మహేంద్ర సింగ్ ధోనీ లేని లోటును భర్తీ చేసేందుకు జూఖ పక్కా ప్లాన్‌తో వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ నుంచి ట్రేడ్ ద్వారా వచ్చిన సంజూ శాంసన్, లాంగ్ టర్మ్ వికెట్ కీపర్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ 115 పరుగులతో (నాటౌట్) వీరవిహారం చేసి చెన్నైకి ఈ సీజన్ మొదటి విజయాన్ని అందించాడు.

**పాయింట్ల పట్టికలో చెన్నై:**

రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని జూఖ ఈ సీజన్‌ను వరుసగా మూడు ఓటములతో అత్యంత పేలవంగా ప్రారంభించింది. కానీ నాలుగో మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల ఖాతా తెరిచింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై 9వ స్థానంలో కొనసాగుతుంది. ఇక చెన్నై తన తదుపరి పోరులో ఏప్రిల్ 14 (మంగళవారం) నాడు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా ధోనీ మైదానంలో కనిపిస్తాడా అని 'ఎల్లో ఆర్మీ' ఆశగా ఎదురు చూస్తోంది. కానీ ధోనీ ఫిట్‌నెస్ సాధిస్తే, కేకేఆర్‌పై ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చే ఛాన్స్ ఉంది. ఒకవేళ అతను రాకపోతే, ఐపీఎల్ 2026 టోర్నీ మొత్తానికి దూరమైనట్లేనని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది.



# తారక్ 'డ్రాగన్'.. టోవినో ప్లేస్ లో ఎవరు?



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఇంటర్నేషనల్ రేంజ్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఆ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

అయితే ఆ చిత్రానికి సంబంధించిన తాజా అప్డేట్ ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్ర కోసం మలయాళ నటుడు టోవినో థామస్ పేరు గతంలో వినిపించింది. కానీ తాజాగా ఆయన ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు రీసెంట్ గా స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఆ నిర్ణయం తీసుకోవడానికి పర్సనల్ తోపాటు ప్రొఫెషనల్ రీజన్స్ ఉన్నాయని తెలిపారు.టోవినో తప్పుకోవడంతో ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం మరో స్టార్ ను రంగంలోకి దించేందుకు మూవీ టీమ్ ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం.

ముఖ్యంగా ఒక ప్రముఖ బాలీవుడ్ నటుడితో చర్చలు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఆ నటుడు ఎవరు అన్నదానిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. త్వరలో ప్రకటించనున్నారని సమాచారం.విలన్ రోల్ మార్పుతో డ్రాగన్ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పటికే భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఆ చిత్రం, తాజా పరిణామాలతో మరింత హైప్ సొంతం చేసుకుంటోంది. ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, ఎన్టీఆర్ పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.అయితే దేవర వంటి భారీ విజయానంతరం ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, సలార్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం డ్రాగన్ పై ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రశాంత్ నీల్ తన హీరోలను ఎలివేట్ చేసే స్టైల్ కు అభిమానులు ఫిదా అవుతుంటారు. ఈ నేపథ్యంలో తారక్ ను సినిమాలో ఎలా చూపిస్తారో అన్న ఆసక్తి అందరిలోనూ కనిపిస్తోంది.

ఇక చిత్రంలో ఎన్టీఆర్ సరసన కన్నడ నటి రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తోంది. కీలక పాత్రలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కని పించ ను న్నా రు. సంగీత బాధ్యతలు రవి బస్రూర్ నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ సినిమా నుంచి ఎన్టీఆర్ పుట్టిన రోజు సంద ర్భం గా మే 20 న ఫస్ట్ లుక్ టీజర్ విడుదల చేసే అవకాశాలు ఉన్నా యని తెలుస్తోంది. మొత్తానికి, తారక్–నీల్ కాం బోలో వస్తున్న ప్రాజె క్ట్ పై రోజు రోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965